

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

భద్రాద్రి కొత్తగూడెం

16

ఆదివారం 27 ఆగస్టు 2017





పాల్వంచ కేటీపీఎస్ కర్మాగారం

కాలుష్య కాసారం!

- పరిశ్రమల ఉద్గారాలకు పంచభూతాలు విలవిల
- అవతరించిపోతున్న జలచరాలు
- మానవాళి ఆరోగ్యంపై దుష్ప్రభావం
- జిల్లాలో ఏటికేడు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- నేడు, రేపు జిల్లాలో ఎంపీ రేణుకాచౌదరి ఆధ్వర్యంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన



కిన్నెరసానిలో కలుస్తున్న యాష్‌పాండ్ వాటర్

సహజ సంపదకు ఆలవాలంగా ఉన్న జిల్లా కాలుష్య కాసారంగా మారుతోంది. ఏటికేడు తగ్గుతున్న అడవులు.. రోజురోజుకు పెరుగుతున్న పరిశ్రమల ఉద్గారాలు.. సింగరేణి ఓపెన్‌కాస్టుల నుంచి వెలువడుతున్న దుమ్ము,ధూళి పర్యావరణానికి హాని చేస్తున్నాయి. మానవాళి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్నాయి. కర్మాగారాల వ్యర్థాలు కలుస్తుండటంతో దక్షిణగంగగా పేరుగాంచిన గోదావరి తన ప్రభను కోల్పోతోంది. అందులో జలచరాలు అంతరించిపోతున్నాయి. ఆది, సోమవారాల్లో జిల్లాలో ఎంపీ రేణుకాచౌదరి ఆధ్వర్యంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పర్యటించనున్న నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

సెంటర్‌స్ప్రెడ్‌లో

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం/భద్రాచలం

కొలువుదీరిన గణనాథులు



'ఆంధ్రజ్యోతి' ఖమ్మం యూనిట్ కార్యాలయంలో కొలువుదీరిన మట్టి గణపతి

మరిన్ని చిత్రాలు : 16వ పేజీలో...

దొరల పాలనకు డెడ్‌లైన్

- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఉద్యమాలు
- ప్రజాగాయకుడు గద్దర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ఘనంగా టీమాస్ ఫోరం ప్రథమ వార్షికోత్సవం

3



కొత్తగూడెంలో టీమాస్ ఫోరం మహాప్రదర్శన



ఎక్కువ ధరకు కొన్న మేకలివే..

ఈ చిత్రంలో కన్పిస్తున్న మేకలు ఎక్సైజ్ శాఖ పునరావాస పథకంలో భాగంగా సారా తయారీ దారులకు కొనుగోలు చేసినవి. జాగ్రత్తగా పరిశీలిస్తే ఇందులో రెండు మూడు తప్ప మిగతావన్నీ చిన్నవే. బహిరంగ మార్కెట్‌లో వీటి ధర ఒక్కో తీరుగా ఉంటుంది. కానీ ఎక్సైజ్ అధికారులు రూ.5,500 చెల్లించారు. కొను'గోల్‌మాల్'కు తెరదీశారు.

మేకల కొనుగోల్‌మాల్!

- 'పునరావాసం'లో ఇష్టారాజ్యం
- పక్కదారి పట్టిన సర్కారు సొమ్ము
- భారీగా వెనకేసుకున్న ఎక్సైజ్ అధికారులు
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు

11

మతసామరస్యాన్ని చాటుతున్న ఆ ముగ్గురు..



కొత్తగూడెం సాంస్కృతికం: ఆ ముగ్గురు యువకులు మూడు మతాలకు చెందినవారు. అయినప్పటికి మత సామరస్యాన్ని చాటుకుంటూ భిన్నత్వంలో ఏకత్వమై నిలిచారు. కులమతాలు వేరైనా సోదర భావాన్ని నింపారు. వారు నివసిస్తున్న ప్రాంతంలో గత ఏడేళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహణలో ఒక్కటవుతారు. భక్తి శ్రద్ధలతో సంస్కృతి, సంప్రదాయాలతో గణనాథుడి పూజలను నిర్వహించడమే కాకుండా ప్రతీఒక్కరికి ఆదర్శమయ్యారు. ఈ మతసామరస్యపు గణపతి నవరాత్రుల ఉత్సవాల వేడుక ఎక్కడోకాదు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్‌కాలనీకి చెందిన ముగ్గురు యువకులు పితాని రమణ(హిందు), వాడిపెల్లి జగరయ్య (క్రిస్టియన్), ఎండీ .షా(ముస్లిం)లు. వీరు ఏటా ఆప్రాంత ప్రజల సహాకారంతో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు రంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఐక్యతను చాటుకుంటున్న వీరిని శుక్రవారం చుంచుపల్లి పంచాయితీ సర్పంచ్ బానోతు లక్ష్మీగోవింద్ శాలువాలతో సత్కరించారు.

పిన్‌కోడ్ సమాచారం తెలుసుకుందాం..



బోనకల్: పిన్ అనేది తపాలా సూచిక సంఖ్య. ఈ విధానం భారత తపాలాసంస్థ 1972 ఆగస్టు15న ప్రవేశపెట్టింది. దేశంలో ప్రధాన తపాలా కార్యాలయాలకు నిర్దిష్టమైన పిన్ నెంబర్‌ను కేటాయించారు. దీని సంఖ్య ఆరు అంకెలతో కూడి ఉంటుంది. పిన్‌కోడులోని మొదటి అంకె తపాలా కార్యాలయం గల ప్రాంతాన్ని, రెండో అంకె ఉప ప్రాంతాన్ని, మూడో అంకె జిల్లాను, అఖరి మూడు అంకెలు వ్యక్తిగత తపాలా కార్యాలయాల సంఖ్యను సూచిస్తాయి. భారత్‌లో తొమ్మిది పిన్‌కోడ్‌ప్రాంతాలున్నాయి. మొదటి ప్రాంతంలో ఢిల్లీ, హర్యాన, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, చండీఘర్‌లు, రెండో ప్రాంతంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు, మూడో ప్రాంతంలో రాజస్థాన్, గుజరాత్, డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీ, నాల్గో ప్రాంతంలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గోవా, ఐదో ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, యనాంలు, ఆరో ప్రాంతంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, లక్షద్వీపాలు, ఏడో ప్రాంతంలో పశ్చిమబెంగాల్, ఒడిషా, అసోం, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, మేఘాలయ, అండమాన్ ఉన్నాయి. ఎనిమిదో ప్రాంతంలో బిహార్, జార్ఖండ్, తొమ్మిదో ప్రాంతంలో ఆర్మీ, ఫీల్డ్‌పోస్ట్‌ఆఫీసు విభాగాలున్నాయి.

అన్నం వండిపెట్టి
చదువుకున్నా

అంకేసరపు సాంబయ్య, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) , ఖమ్మం



- ఖమ్మం కల్చరల్

'చిన్నతనంలోనే అమ్మచనిపోయింది.. నాల్గోతరగతి నుంచి హాస్టలో ఉండి చదువుకున్నా.. లెక్కల మాస్టారి ఇంట్లో వంట పనులు చేసుకుంటూ.. ఆయన చెప్పిన చదువే నన్నీ స్థాయిలో నిలబెట్టింది.. ఆయన స్ఫూర్తితో నేడు ఇంజనీర్‌గా నిలదొక్కుకున్నా..' అంటూ తన బాల్య స్మృతులను పంచుకున్నారు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) అంకేసరపు సాంబయ్య. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట ఆయన మాటల్లోనే..

బాల్యమంతా హాస్టల్లోనే..!

చిన్నతనంలోనే అమ్మ ఎల్లమ్మ చనిపోవడంతో అన్నీ నాన్నే చూశారు. బాల్యమంతా హాస్టల్లోనే కొనసాగింది. అప్పుడే లెక్కలు మాస్టారు లక్ష్మయ్య చదువులో నా చురుకుతనాన్ని గుర్తించారు. లక్ష్మయ్య సారు బ్రహ్మచారిగా రూంలో ఉండడంతో ఆయన ఇంటికి తరచుగా వెళ్లేవాణ్ని. అయనకు బియ్యం కడిగిపెట్టడం.. వంట చేయడం లాంటి పనులు చేస్తూ సార్‌తో లెక్కలు చెప్పించుకునే వాణ్ని.

తపాలాశాఖలో ఉద్యోగాన్ని వదులుకున్నా..

ఇంటర్మీడియట్ పూర్తవ్వగానే 1982లోనే తపాలాశాఖలో ఉద్యోగం వచ్చింది. అప్పట్లో టైపింగ్‌లోయర్ హైయ్యర్ పాసవ్వడంతో ఉద్యోగం వచ్చింది. కానీ మాస్టారు సలహా మేరకు ఎంసెట్ రాశా. మంచి ర్యాంకు లభించడంతో జేఎన్టీయూ హైదరాబాద్‌లో సీటు వచ్చింది.

ఒక పూట భోజనం మానేసిన రోజులు..

రూ.100 కోసం ఒక పూట భోజనం మానేసిన సంఘటనలు ఉన్నాయి. ఇంజనీరింగ్ చదివేటప్పుడు జేఎన్టీయూలో హాస్టల్లో చికెన్, మటన్‌తో భోజనాన్ని పెట్టేవారు. ఇంటికి రావాలన్న చిల్లిగవ్వ కూడా ఉండేది కాదు.. ఒక పూట భోజనాన్ని మానేస్తే వాళ్లు రూ 100 నుంచి రూ150 ఇచ్చేవారు.. ఆ డబ్బులతో ఖర్చులకు వాడుకునే వాణ్ని.

పిల్లలను తీర్చిదిద్దింది నా భార్యే

మన్యంలో ఉద్యోగంతో నిత్యం బిజీగా ఉండేవాణ్ని. ఇద్దరు పిల్లల బాధ్యత నా భార్య సుజాత చూసుకునేది. ఆమె బీకాం ఇంగ్లీష్‌మీడియం చదువుకుంది. పిల్లలు డాక్టర్ చదువుతున్నారు. ఇంజనీరింగ్ చదివే రోజుల్లో వాస్తవానికి నేను సివిల్స్ రాద్దామని అనుకున్నా కానీ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగం నాకు అనివార్యం అయ్యింది.



భవనం పైభాగంలో పండించిన వంకాయలు



ఇటుకతో నిర్మించిన నర్సరీల్లో దానిమ్మ, గోంగూర మొక్కలు



పలురకాల పూలు ఇతర మొక్కలు

ప్రజావైద్యుడు..
పర్యావరణ ప్రేమికుడు

రెండేళ్లుగా ఉద్యాన మొక్కల పెంపకం
ఇంటిపైభాగాన్ని సుందరవనంగా తీర్చిదిద్దిన డాక్టర్ డి.కోటయ్య



నాలుగున్నర దశాబ్దాల నుంచి ప్రజావైద్యునిగా ఆయన వైరా ప్రాంతానికి సుపరిచితుడు. వైద్యుడిగానేకాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు కృషిచేస్తున్నారు. ఖాళీగా ఉన్న తన భవన పైభాగాన్ని వృథాగా ఉండనివ్వకుండా హరితనందనంగా మార్చారు. సేంద్రియ ఎరువులతో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. అంతేకాకుండా పలురకాల పండ్ల మొక్కలు, రకరకాల పూలమొక్కలను పెంచుతున్నారు. హరితహారం ఇతరత్రా కార్యక్రమాలను పాలకులు ప్రచార ఆర్భాటాలతో నిర్వహిస్తుండగా ఆయన మాత్రం వాటన్నింటికీ దూరంగా సమాజంలో తనవంతుగా పర్యావరణ ప్రేమికుడిగా మారారు. ఆయనే ప్రముఖ వైద్యుడు డాక్టర్ డి.కోటయ్య

- వైరా

వైరా విశాల సహకార పరపతి సంఘం పక్కనే ఉన్న తన శారదా నర్సింగ్‌హోమ్ భవన పైభాగంలోని ఖాళీ ప్రదేశం మొత్తాన్ని హరితనందనంగా తీర్చిద్దారు కోటయ్య. రెండు సంవత్సరాల నుంచి ఆయన మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వైద్యుడిగా ఓవైపున ప్రజలకు సేవలందిస్తూనే ఖాళీ సమయంలో మొక్కల మధ్యనే గడుపుతున్నారు. బత్తాయి, ద్రాక్ష, వాటర్‌ఆపిల్, సపోట, మామిడి, బొప్పాయి, పనస, సీతాఫలం, దానిమ్మ, యాపిల్, పుచ్చ, నిమ్మకాయ వంటి పండ్ల మొక్కలను పెంచుతున్నారు. వంకాయ, మిర్చి, మునగ, దోస, బీరకాయ, పొట్లకాయ, కాకరకాయ, బచ్చలకూర, గోంగూర, గంగుబాయికూర, తోటకూర వంటి కాయగూరలు, ఆకుకూరలు పెంచుతున్నారు. గులాబి, మందారం, కాగితపు పూలు, చామంతి వంటి పూలమొక్కలు కూడా ఇక్కడ ప్రత్యేకంగా పెంచుతున్నారు.

300ల రకాలు

పండ్లు, కాయగూరలు, పూలమొక్కలు మొత్తం కలిపి 250నుంచి300కుపైగా మొక్కలను భవనం పైభాగంలో పెంచుతున్నారు. ఈ మొక్కల పెంపకం కోసం భవనం పైభాగంలో ఇటుకలతో సిమెంట్‌తొట్లు నిర్మించారు. వాటిలో మట్టిపోసి మొక్కలు పెంచుతున్నారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులను దరిచేరనివ్వకుండా కేవలం సేంద్రియ ఎరువులను మాత్రమే ఉపయోగిస్తున్నారు.



భవనం పైభాగంలో కుండీల్లో పెంచుతున్న వివిధ రకాల పూలమొక్కలు

సేంద్రియ సాగు

దాదాపు రూ.రెండులక్షలకుపైగా ఖర్చుచేసి ఇటుకలతో నిర్మించిన సిమెంట్ నర్సరీలు, పూలకుండీల్లో మొక్కలను పసిపాపల్లా సాకుతున్నారు. ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం మోటారు ద్వారా నీళ్లు పడుతున్నారు. గత ఏడాది నుంచి ఈ భవనం పైభాగంలో సేంద్రియ ఎరువులతో పండించిన వంకా య ఇతర కాయగూరలను, ఆకుకూరలను తాము ఆహారంగా తీసుకుంటున్నామని బయట కూరగాయలు, ఆకుకూరలు కొనాల్సిన అవసరం లేకుండాపోయిందని డాక్టర్ కోటయ్య తెలిపారు. వైద్యవృత్తితోపాటు చిన్ననాటి నుంచే మొక్కలు పెంచటం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ మొక్కల పెంపకంలో ఎంతో సంతృప్తి ఉందని ప్రతీఒక్కరూ ఖాళీస్థలాలు లేవనో మరేదో కారణం చెప్పకుండా ఇళ్లపైనున్న ఖాళీప్రదేశంలో మొక్కలు పెంచుకోవచ్చని సూచించారు.



బత్తాయి మొక్కను పరిశీలిస్తున్న కోటయ్య

దొరల పాలనకు డెడ్‌లైన్

- రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఉద్యమాలు
- ప్రజాగాయకుడు గద్దర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు
- కొత్తగూడెంలో ఘనంగా టీ-మాస్ ఫోరం ప్రథమ వార్షికోత్సవం



అభివాదం చేస్తున్న టీ మాస్ ఫోరం నాయకులు



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

కొత్తగూడెంటౌన్: రాష్ట్రంలో దొరలపాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని టీ మాస్ ఫోరం రాష్ట్రస్టీరింగ్ కమిటీ సభ్యుడు, ప్రజా గాయకుడు గద్దర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంభిస్తున్న నియంతృత్వపాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది అక్టోబర్‌లో టీమాస్ ఫోరం ప్రత్యేక ఉద్యమాన్ని చేపడుతుందని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని, సామాజిక తెలంగాణను సాధించుకుంటామన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని కొత్తగూడెంక్లబ్‌లో టీమాస్ ఫోరం జిల్లా సదస్సులో వారు మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ ప్రజలను నయవంచనకు గురి చేసిందన్నారు. దీనిపై ఉద్యమిస్తామన్నారు. టీమాస్ ఫోరం ఏఒక్కరి చేతిలో పెత్తనంకాదని, అన్ని కులాలు, ప్రజాసంఘాల పోరాటసంఘమని గుర్తు చేశారు. దొరల పాలన తెలంగాణకు స్వస్తి చెప్పేందుకు ఇప్పటికే 287ప్రజాసంఘాలతో తెలంగాణ సామా జిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టిమాస్) ఏర్పాటు అయిందని, దీని ద్వారారాష్ట్రంలో సామాజిక తెలంగాణను సాధించుకుంటామన్నారు. ఈ ఫోరం కుల, ప్రజల సంఘాలతో బలపడిందని, గ్రామ స్థాయిలో కూడా ప్రత్యేక కమిటీలు వేసి ఈ కమిటీలో సెప్టెంబర్‌లో పూర్తి చేసి క్రియాశీలక సన్నాహాలను చేపట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. టీమాస్ ఫోరం ఏఒక్కరి చేతిలో పెత్తనం కాదని, అన్ని కులాలు, ప్రజాసంఘాల పోరాట సంఘమని గుర్తు చేశారు. అనంతరం గద్దర్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రత్యేక కళారూపాలతో ప్రదర్శించి కళ్లకు అద్దినట్లు చూపించారు. ఈ సదస్సులో కుల, ప్రజాసంఘాల బాధ్యులతో పాటు టి మాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ కన్వీనర్ జాన్ వెస్లీ, భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, పాపయ్య మాదిగ, అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్, మచ్చా వెంకటేశ్వర్లు, వాసం రామకృష్ణ, సోందే వీరయ్య, మల్లెల రామ నాధం, జెబి.శౌరి, కూసపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల

చర్ల: మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టులోకి వరదనీరు ఉధృతంగా వస్తోంది. శనివారం ఉదయం ప్రాజెక్టు మూడు గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి నాలుగు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటి మట్టం 73.18 మీటర్లుగా ఉంది. అలాగే ఇన్‌ఫ్లో 4238 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 250 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు వద్ద ఏఈ వెంకటేశ్వర్లు ఎప్పటి కప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం 12గేట్లు 3అడుగుల మేరఎత్తి 24 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

పాల్వంచరూరల్: కిన్నెరసాని జలాశయానికి ఇన్‌ఫ్లో పెరగడంతో 407అడుగులకు నీటిమట్టం చేరింది. శనివారం రాత్రి ఒక గేటు ఎత్తి 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయానికి 300క్యూసెక్కుల నీరు చేరుతుం డటంతో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. అధికారులు పరివాహక ప్రాంత గ్రామా ల ప్రజలకు ముందస్తుగా ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. ఒకగేటు ఎత్తి 5వేల క్యూసెక్కుల నీటిని వదిలిపెట్టారు.జలాశయం ఈఈ ఉప్పలయ్య, ఏడీ రామకృష్ణ,ఏఈ సురేష్ నీటిని విడుదల చేశారు.

దసరా ఉత్సవాలకు ముందస్తు ప్రణాళిక



సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు

పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల మండలి పేర్కొంది. శనివారం ఆలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడు కోడి వెంకటేశ్వర్లు సభ్యులు సమావేశం లో ఏర్పాట్లపై సమీక్షించారు. గత ఏడాదికి మించి భక్తులు వచ్చేలా ప్రచారం నిర్వహించాలన్నారు. ముందుగానే వాల్‌పోస్టర్లు, కరపత్రాలను, ప్లెక్సీలను ఏర్పాట్లు చేయాలన్నారు. దేవస్థానం అభివృద్ధిపై తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌ను దేవదాయశాఖ, ఆర్కిటెక్ట్ అధికారులు పరిశీలించారని చెప్పారు. ఎమ్మెల్యే జలగం సూచించిన ప్రకారం పనులు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో ఈవో శ్రీనివాసరావు, సభ్యులు శాంతమ్మ, టి.వెంకటేశ్వర్లు, చారుగుండ్ల రమేష్, ఆరుద్ర సత్య నారాయణ, భూక్యా చంద్రశేఖర్, టి.నరేంద్ర బాబు, జామ్లు, రాజమల్లు, పురుషోత్తం శాస్త్రీ పాల్గొన్నారు.

మినీ లోకం



ప్రిన్సిపాల్ తీరుపై విద్యార్థుల ఆందోళన

ఇల్లెందురూరల్: మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ తీరుకు నిరసనగా శనివారం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. రొంపేడ్ పంచాయతీ 24ఏరియాలోని మైనారిటీ గురుకులంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలేదని, మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ విద్యార్థులను విచక్షణారహితంగా కొడుతున్నాడని ఆరోపిస్తూ టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ పడిదల నవీన్, నియోజకవర్గ ఇన్‌చార్జి మెరుగు కార్తీక్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాల స్థాయిలో విద్యాబోధన చేసేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇల్లెందులో అందుకు విరుద్ధంగా ప్రిన్సిపాల్ వ్యవహార శైలి మూలంగా విద్యార్థులు అవస్థలుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రిన్సిపాల్‌ను, వార్డెన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ ముదాస్సీర్ హుస్సేన్‌ను వివరణ కోరగా తనపై విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు లేనిపోని అరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తున్నామని, మెనూ ప్రకారమే భోజనాన్ని అందిస్తున్నామని వివరించారు.

పది క్వింటాళ్ల బియ్యం పట్టివేత

ములకలపల్లి: ఆటోలో తరలిస్తున్న పదిక్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.పాల్వంచ నుంచి ములకలపల్లి మీదుగా చింతలపూడికి తరలిస్తున్నారని పాల్వంచ డీటీ భగవాన్‌రెడ్డికి సమాచారం అందించింది. దీంతో ములకలపల్లిలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా, రెండు ప్యాసింజర్ ఆటోల్లో 10క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించారు. పట్టుబడిన ఆటోలను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. నిందితులపై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సివిల్ సప్లయ్ డీటీ భగవాన్‌రెడ్డితోపాటు డీటీలు ప్రసాద్, కిషోర్, కానిస్టేబుల్ పుల్లారావులు పాల్గొన్నారు.

30 నుంచి మండలస్థాయి పాఠశాలల క్రీడలు

మణుగూరు రూరల్: మణుగూరు మండల స్థాయి పాఠశాలల క్రీడలను ఈ నెల 30, 31 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పీఈటీ అనీల్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ నిర్వహిస్తామన్నారు. ఈ క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత (కో-ఎడ్యుకేషన్) పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

జై..జై.. గణేశా..

●భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు ● ఆకట్టుకుంటున్న భారీ సెట్టింగ్‌లు


వేడుకలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



పూజలో పాల్గొన్న సింగరేణి జీఎం దంపతులు

మణుగూరు: వినాయక చవితిని పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఊరూవాడా వేడుకలు నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన భారీ సెట్టింగ్‌లు ఆకట్టుకున్నాయి. శుక్రవారం తెల్లవారు జాము నుంచి మహిళలు ఇళ్లు వాకిళ్లు శుభ్రం చేసుకుని.. మామిడి తోరణాలు... రంగవల్లులతో అలంకరించుకున్నారు. అడుగడుగునా వెలసిన వినాయక మండపాలతో పట్టణం కొత్త కళను సంతరించుకుంది. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా పలు మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఎస్పీ బిల్లా అశోక్‌కుమార్ వేడుకల్లో పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కరకగూడెంలో..

మండలంలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా వినాయక చవితి నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సారపాకలో..

బూర్గంపాడు మండలంలోని సారపాకలోని వివిధ కాలనీలలో శుక్రవారం ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. విజయనగర్, భాస్కర్‌నగర్, గాంధనగర్, ఒడియా క్యాంపు, బసప్ప క్యాంపు గ్రామ పంచాయతీ వెనుక బజారు, సారపాక, తాళ్లగొమ్మూరు తదితర ప్రాంతాల్లో విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఐటీసీ రోటరీ ఇన్ భద్రా ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మట్టి గణనాథులను ఉచితంగా పంపిణీ చేశారు. సారపాక వర్తక సంఘం ప్రతినిధులు కోల్‌కతా నుంచి ప్రత్యేక మట్టితో తయారు చేయించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అశ్వాపురంలో..

మండలంలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అశ్వాపురంతో పాటు అన్ని గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాథుడి వేడుకలు జరిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథుడిని ప్రతిష్ఠించి పూజలు జరిపారు. అశ్వాపురం ఎస్‌బీహెచ్ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై సంతోష్ పాల్గొని పూజలు జరుపగా మొండికుంట , బస్టాండు సెంటర్లో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు

బూర్గంపాడులో..

వినాయక చవితి వేడుకలను మండల ప్రజలు శుక్రవారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గుమ్మాలకు మామిడి తోరణాలతో అలంకరించారు. మండలంలోని పలు మండపాల్లో ఎంపీపీ కైపు రోశిరెడ్డి, జడ్పీటీసీ భట్టా విజయగాంధీ, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.


సారపాకలో..


అశ్వాపురంలో..


మోరంపల్లి బంజర గ్రామంలో

'పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

మణుగూరు: నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి.. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌టీటీఎఫ్ మండల అధ్యక్షుడు భూక్యా శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు తలపెట్టిన సామూహిక సెలవుకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తోందని ప్రకటించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గోపి, రాంసింగ్, కిషన్, రవికుమార్, రాందాస్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అర్థరహిత ఆరోపణలు మానుకోవాలి: టీఆర్ఎస్

మణుగూరు: టీడీపీ నేతలు టిఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు అర్థరహితమని టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ఏ పథకమైనా పూర్తిగా అమలు కావడానికి కొంత సమయం పడుతుందన్నారు. దీనికే కేసీఆర్ ప్రభుత్వం ఏమీ చేయడం లేదనడం సరికాదన్నారు. రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అర్థరహిత విమర్శలు మానుకోవాలన్నారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'ఐటీడీఏ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

భద్రాచలం: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఏకీకృత సర్వీసు రూల్సును ఐటీడీఏ ఉపాధ్యాయులకు వర్తించే విధంగా ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జీపీఎస్, ఏపీఎస్ పాఠశాలల్లో పదిమంది విద్యార్థులు ఉన్న చోట కూడా ఇద్దరు ఉపాధ్యాయులను కొనసాగించాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిజ్జ శ్రీనివాస్, పూనెం శ్రీను తదితరులు ఉన్నారు.

జీఎంకు వినతి


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

మణుగూరు: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీలో బెల్టు క్లీనింగ్, ఇన్‌పుట్ క్రషర్‌పై, సివిల్ విభాగంలో కార్పెంటర్లు, మేషన్ మేస్త్రీలు, ప్లంబర్లుగా, కన్వేయన్స్ వాహనాలపై పని చేస్తున్న డ్రైవర్లను స్కిల్డ్ కార్మికులుగా గుర్తించాలని కోరుతూ.. శనివారం ఇఫ్టూ ఆధ్వర్యంలో ఏరియా జీఎం సిహెచ్ నర్సింహారావుకు వినతిపత్రం సమర్పించారు. అలాగే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్న వారికి రోజుకు రూ.506 చెల్లించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు నాసర్‌పాషా, నాగేశ్వరరావు, సంజీవరావు, రవీందర్‌రావు, రాంబాబు, ప్రసాద్, సుధీర్, వీర్రాజు, రవి పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఈ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏటీఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పస్కా నాగరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్సం అంజయ్య, జయబాబు మాట్లాడారు. సోమవారం నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ జిల్లా కార్యదర్శులు బాలరాజు, శ్రీనివాస్, రాంప్రసాద్, కొమరం వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి దయానందస్వామి


వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

పినపాక: వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్‌వో) దయానందస్వామి వైద్యాధికారులకు సూచించారు. శనివారం పినపాక మండలంలోని సీతంపేట గ్రామంలో నిర్వహించిన ఎంఆర్ క్యాంపునుడీఎంఅండ్‌హెచ్‌వో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున జ్వరాలు డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని దీనిపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో నిత్యం వైద్య శిబిరాలు నిర్వహించాలని రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేపట్టాలన్నారు. వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం జిల్లాలో విజయవంతం కావస్తుందని పినపాక మండలంలో 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమంలో మణుగూరు, పినపాక, వైద్యాధికారులు వీరబాబు, సుధీర్‌నాయక్, మొబైల్ టీం వైద్యాధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

సరోజ వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ


దుస్తుల పంపిణీ

భద్రాచలంటౌన్: జాతీయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని భగవత్ రామానుజ సేవా సమితి వికాస తరంగిణి, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సరోజ వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షురాలు కమలా రాజశేఖర్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు దోసపాటి రాము, వికాస తరంగిణి బాధ్యులు గట్టు వెంకటాచార్య, పరిమి సోమశేఖర్, పొడిచేటి వనజ, సత్యలక్ష్మి, సీతామహాక్ష్మి, లయన్స్ క్లబ్ కార్యదర్శి గాదె మాధవరెడ్డి, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
భద్రాచలం
ఆదివారం 27 ఆగస్టు 2017

'మహాధర్నాను విజయవంతం చేయండి'

చర్ల: ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటీడీఏ ఎదుట నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఏటీఎఫ్ మండల కార్యదర్శి పర్శిక నాగేశ్వరావు, నిరుద్యో సంఘం మండల అధ్యక్షుడు ఆలం సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం చర్లలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో రమణయ్య, కృష్ణ, సత్యనారాయణ, సోయం ఆనందరావు, నర్సింహామూర్తి పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాధులు

● వైభవంగా వినాయక చవితి వేడుకలు ● ఊరువాడా ఘనంగా పూజలు


భద్రాద్రి ఇందిరా మార్కెట్‌లో


పాత రూరల్ పోలీసు స్టేషను వద్ద


తాతగుడి సెంటర్లో


చాంబర్‌ఆధ్వర్యంలో..

భద్రాచలం: ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో వాడ వాడలా విఘ్ననాధుడైన గణపతి కొలువుదీరాడు. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గణేష్ ప్రతిమలను ఊరేగిస్తూ వివిధ మండపాలకు మేళతాళాలతో భాజభజంత్రీలతో తీసుకొచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణంలోని విజయ గణపతి ఆలయంలో, యుబీ రోడ్డు వ్యాపారస్తులు, ఛాంబర్ ఆఫ్‌కామర్స్ ఆధ్వర్యంలో నెహ్రూ మార్కెట్లో, లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రిడ్జి రోడ్డులో, సూపర్‌బజారు సెంటర్, తాతగుడి సెంటర్, ఇందిరాగాంధీ రోడ్డు, రాజవీధి, అంబాసత్రం, కూనవరం రోడ్డు, ఏరియా వైద్యశాల వద్ద, గోళ్లగట్ట రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో గణనాధులను ప్రతిష్టించారు. దీంతో పట్టణమంతా గణనాధులతో శోభాయమానంగా ఉంది.

నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన డీఎస్పీ

భద్రాచలంలోని గణేష్ నిమజ్జన ఘాట్ వద్ద చేపడుతున్న ఏర్పాట్లను మణుగూరు డీఎస్పీ బి.అశోక్‌కుమార్ పరిశీలించారు. శనివారం ఆయన భద్రాచలం సీఐ బి.శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి పరిశీ లించారు. నిమజ్జనంకు తరలివచ్చే గణనాధులు త్వరగా నిమజ్జనమయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో లైటింగ్ నిర్వహణ, తాత్కాలిక రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పనులను భద్రాచలం పంచాయతీ, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ అధికారులు సమన్వయంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

చర్లలో..

చర్ల మండలంలో గణనాధులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పండపాల్లో గణనాధులను ప్రతిష్టించారు. వినాయకుడికి బహుప్రీతి అయిన ఉండ్రాళ్లు, కుడుములు ఇతర పదార్థాలను నైవేద్యంగా అందిస్తున్నారు. రాత్రివేళ ఆలయాల్లో భజన బృందాలచే భజన పాటలు ఆలపిస్తున్నారు. మండలకేంద్రం, గ్రామాల్లో ఈ వినాయక మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల మట్టితో తయారు చేసిన విగ్రహాలు ప్రత్యేక పూజలు అందుకుంటుండగా మరికొన్ని చోట్ల ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసిన విగ్రహాలు పూజలు అందుకుంటున్నాయి. ప్రతీ చోట సందడి వాతావరణం కనపడుతోంది.

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం: మండలపరిధి లక్ష్మీనగరం అభయాంజనేయస్వామి వారి ఆలయంతోబాటు పలు గ్రామాల్లో శుక్రవారం గణనాధులను వైభవంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా స్వామివారిని మేళతాళాలతో వైభవంగా ఊరేగించారు. అందంగా అలంకరించిన వేదికలపై ఆసీనుడైన గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ


చర్లలో..


దుమ్ముగూడెంలో..

భక్తి ప్రపత్తులతో వేంకటేశ్వరస్వామి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం: భద్రాచలంలోని ఇందిర మార్కెట్ గల్లీలో కొలువుదీరిన గణపతి వద్ద శనివారం రాత్రి శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం, కంకణదారణ, యోక్తదారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యాదారణ, తలంబ్రాల కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


హాజరైన భక్తులు

భద్రాచలం ఎంఈవోగా వెంకటేశ్వరరావు



భద్రాచలం: భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో)గా కె.వెంకటేశ్వరరావును నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి హయగ్రీవాచారి ఉత్తర్వులు జారీ చేశారు. బూర్గంపాడు ఎంఈవోగా పని చేస్తున్న వెంకటేశ్వరరావుకు భద్రాచలం ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఎంఈవోగా పని చేస్తున్న జయరావు అనారోగ్య కారణంతో మెడికల్ లీవు పెట్టడంతో వెంకటేశ్వరరావుకు బాధ్యతలు అప్పగించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కేకేవీ బుల్లికృష్ణ


మాట్లాడుతున్న బుల్లికృష్ణ

భద్రాచలంటౌన్: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కేకేవీ బుల్లికృష్ణ అన్నారు. శనివారం గ్రీన్ భద్రాద్రి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, భావి తరాలకు గ్రీన్ భద్రాద్రిని, ఆహ్లాదకర పర్యావరణాన్ని ఇవ్వాలన్నారు. భద్రాచలంలో మొక్కలు నాటి వాటి సంరక్షణను పర్యవేక్షించడంలో గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శివ శంకరరావు, పీవీ కృష్ణమాచారి, గోళ్ల భూపతిరావు, కృష్ణ, దాసప్ప, జి.మాధవరెడ్డి, కె.నాగరాజు, తిరుమలరావు, ఎంవీ ప్రసాదరావు, రాం ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నిబంధనలను పాటించాలి

చట్టంలోని నిబంధనలను పాటించాలని భద్రాచలం జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ బుల్లికృష్ణ అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్స్ యూనిట్స్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడారు. బాల నేరస్తుల పట్ల అధికారులు బాధ్యతతో, సహృద్భావంతో వ్యవహరించాలన్నారు. నేరస్తులుగా కాకుండా చట్టాన్ని విబేధించిన బాలురుగా వ్యవహరించాలన్నారు. బాలుర పట్ల సున్నితంగా వ్యవహరించాలని తెలిపారు. బాల నేరస్తుల చట్టంపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం న్యాయవాది శ్రీనివాస శర్మ చట్టాలపై అవగాహన కల్పించారు. హైకోర్టు న్యాయవాది పావన రాజ్యాంగంలోని పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వసంతరావు, న్యాయవాదులు పీవీ కృష్ణమాచారి, అంబేద్కర్ తిరుమలరావు, వైద్యులు వెంకటేశ్వర్లు, ఎంవీ రమణ, నర్మద, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

స్వయం పాలన పోరాటానికి సంపూర్ణ మద్దతు

భద్రాచలంటౌన్: పట్టణంలోని ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న జీఎస్పీ దీక్షలను భద్రాచలం సీనియర్ అడ్వకేట్ పీవీ కృష్ణమాచారి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు దాటినా ఆదివాసీలు విద్యారంగంలో వెనుకబడి ఉన్నారన్నారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఆదివాసీల కోసమే రూపొందించబడిందన్నారు. 1996లో స్వయం పాలన చట్టం ఉన్నా స్వయం పాలనకు విరుద్దంగా జీవో నెం.54 వచ్చిందన్నారు. ఈ దీక్షల్లో సమ్మక్క, సోడి స్వర్ణ, ప్రియాంక, మహేశ్వరి, వెంకన్నబాబు, సోడే శ్రీను, గొగ్గెల రాజేష్ పాల్గొన్నారు.

గుట్కాల పట్టివేత

బూర్గంపాడు: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గుట్కాలు విక్రయిస్తున్న ఇరువురిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చింతా లక్ష్మీరెడ్డి, ఎండీ జానీలకు చెందిన చిల్లర కొట్టు దుకాణాల్లో గుట్కాలు విక్రయిస్తున్నారనే సమాచారంతో ఎస్సై దాడి చేయగా వారి వద్ద రూ.రెండు వేలు విలువ చేసే గుట్కాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై గుర్రం ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

సీపీఐ కౌన్సిలర్ల నిరసన

కొత్తగూడెం టౌన్: మునిసి పాలిటీలో 45 రోజుల నుంచి పరిపాలన స్తంభించిందని, పారిశు ద్యం, వీధి దీపాల నిర్వాహణ అస్తవ్యస్తంగా మారిందని సీపీఐ కౌన్సిలర్లు సీపీఐ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాల యం ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు మాటా్లడారు. 45 రోజుల నుంచి మరుగుదొడ్ల వోడీఎఫ్ పేరుతో మునిసిపల్ అధికారులు ప్రజలకు అందుబాటులో లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. పారిశుధ్యానికి వినియోగించే ట్రాలీలను కూడా ప్రైవేట్ కాంట్రాక్టర్ల సామగ్రిని తరలించడానికి వినియోగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

అమ్మా అని పిలవరా చిన్నా!

● జల్లేరు వాగులో సంపత్ మృతదేహం లభ్యం



రోదిస్తున్న తల్లి

ఆళ్లపల్లి/గుండాల: అమ్మా అని ఒక్కసారి పిలవరా చిన్నా.. నువ్వులేని బతుకులు మాకేందుకురా.. నాయనా..అమ్మను వచ్చానురా.. నువ్వు లేకపోతే నిద్ర పట్టదురా అంటూ ఓ తల్లి బోరున విలపించింది. కొడుకు మృతదేహాన్ని చూసి గుక్కపట్టి ఏడుస్తుండటంతో అక్కడివారంతా తీవ్ర విషాదంలో నిండి పోయారు. శుక్రవారం రాత్రి ఆళ్లపల్లిలోని పాతూరు గ్రామానికి చెందిన గొగ్గల సంపత్(3) తల్లి వద్దకు వెళ్లేందుకు జల్లేరు వాగు దాటుతున్నాడు. ఈక్రమంలో వాగు ఉధృతికి కొట్టుక పోయి చనిపోవటం తెలిసిందే. శనివారం బాలుడి మృతదేహన్ని జాలుగుట్ట వద్ద నిర్మించిన చెక్‌డ్యాం వద్ద వెలికితీశారు... శుక్రవారం గొగ్గల లక్ష్మయ్య-సునిత దంపతులు, వారి పిల్లలు కల్యాణి, సంపత్‌ను తీసుకుని పొలం పనులకు వెళ్లారు. సాయంత్రం కాగానే, లక్ష్మయ్య ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంటికి రాగా, సునీత పోలం వద్దనే నాటు వేస్తోంది. లక్ష్మయ్య ఇంట్లో పనులు చేస్తుండగా, సంపత్ మళ్లీ తల్లి వద్దకు బయలు దేరాడు. అక్క కల్యాణి సైతం తమ్ముడు వద్దంటూ వెంట వస్తుండగానే, సంపత్ పరుగులు తీస్తూ, అమ్మా అంటూ ముందుకు సాగుతున్నాడు. వెనుకనే ఉన్న అక్క కల్యాణి వచ్చేలోపున్నే, సంపత్ జల్లేరువాగులోకి వెళ్లాడు. ఒక్కసారిగా వరద పెరగడంతో సంపత్ కొట్టుకుపోయాడు. ఈ విషయాన్ని కల్యాణి పరుగున వెళ్లి తండ్రికి చెప్పింది. అప్పటికే సంపత్ చాలాదూరం కొట్టుకపోవడంతో ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం గ్రామస్తులు మూకుమ్మడిగా వాగు వెంట గాలింపు చేపట్టారు. జాలుగుట్ట వద్ద నిర్మించిన చెక్‌డ్యాం వద్ద సంపత్ మృతదేహం లభ్యమైంది. దీంతో శనివారం గ్రామంలో వినాయకచవితి చేసుకోలేదు.

మొద్దులగూడెంలో డెంగ్యూ కేసు



రక్త నమూనాలను సేకరిస్తున్న దృశ్యం

జూలూరుపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని అనంతారం పంచాయతీ పరిధిలోని మొద్దుల గూడెం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైంది. గ్రామానికి చెందిన గుంపెన రామస్వామి జ్వరంతో బాధపడుతున్నాడు. వైద్యచికిత్సకు కొత్తగూడెం ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరం సోకినట్లు నిర్ధారించారు.ఇదే ఆసుపత్రిలో మూడు రోజులు చికిత్స పొందాడు. ఆరోగ్య పరిస్థితి మెరుగు పడడంతో రామస్వామిని వైద్యులు ఇంటికి పంపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో మరికొంతమంది విషజ్వరాలతో బాధపడుతున్నారు. డెంగ్యూ కేసు నమోదు కావడంతో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం మొద్దులగూడెం పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జ్వర పీడితల నుంచి రక్త నమూనాలను సేకరించి మందులను అందజేశారు. ఎంపీడీవో బి.భారతి గ్రామంలో పర్యటించారు. డ్రెయిన్లలో పూడికతీత పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో పాపయ్య, వైద్యురాలు గీతా పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరి మృతి

● ఆసుపాక-నందిపాడు మధ్య మూడు ఘటనలు
● కారు, లారీ బోల్తాతో మరో ఆరుగురికి గాయాలు

ఒకేప్రాంతంలో జరిగిన మూడు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో శనివారం జరిగింది. ఈ మూడు ప్రమాదాలు నందిపాడు-ఆసుపాక గ్రామాల మధ్య నాలుగు కిలోమీటర్ల పరిధిలోనే జరగటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బాధితులంతా ఆంధ్రపదేశ్ రాష్ట్రానికి చెందిన వారు..



సత్యవర్ధన్ మృతదేహం, చికిత్స పొందుతున్న సుజాత, విలపిస్తున్న ప్రసన్న

అశ్వారావుపేట రూరల్/టౌన్: ద్విచక్రవాహనం అదుపు తప్పటంతో ఓ యువకుడు మృతి చెందాడు. తల్లి పరిస్థితి విషమంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుక్కునూరు మండలం సీతానగరం గ్రామానికి చెందిన బద్దెపాటి సుజాత, ఆమె కుమారుడు సత్యవర్ధన్ టీనర్సాపురం మండలంలో కూతురు ప్రసన్నను చూసేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ప్రసన్న గర్భవతి కావటంతో నాలుగు రోజుల కితం సత్యవర్ధన్ చూసి వచ్చాడు. తల్లి సుజాత కూడా కూతురును చూడాలని కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. నందిపాడు దాటిన తరువాత కూతురుతో మాట్లాడుతున్నారు. సత్యవర్ధన్ వాహనం నడుపుతుండగా తల్లి సుజాత కూతురుతో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఇదే సమయంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రంగా గాయాలయ్యాయి. ఈఘటనలో ఫోన్ ఆగిపోవటంతో కంగారుపడిన ప్రసన్న మరోసారి ఫోన్‌చేయగా అటుగా వెళుతున్న వ్యక్తులు ప్రమాదం జరిగినట్లు చెప్పారు. స్థానికులు సుజాత, సత్యవర్ధన్‌ను 108ద్వారా అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సత్యవర్ధన్ ప్రాణాలు విడిచాడు. తల్లి సుజాత పరిస్థితి విషమంగా మారింది. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. సోదరుడు మరణంతో చెల్లెలు ప్రసన్న రోదనలు మిన్నంటాయి. సంఘటన స్థలాన్ని సీఐ రవికుమార్, ఏఎస్ఐ శంకరరావు సందర్శించి, కేసు నమోదు చేశారు.

భద్రాచలం ఆలయానికి వెళుతూ మరికొందరికి గాయాలు

భద్రాచలం రాముడి దర్శనానికి వెళుతున్న ఓ కుటుంబం స్వల్పగాయాలతో బయటపడ్డారు. విజయవాడకు చెందిన యార్లగడ్డ ఏడుకొండలు, అతని బార్య విజయలక్ష్మీ, కుమారుడు గణేశ్ కారులో విజయవాడ నుంచి భద్రాచలం వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసుపాక దాటిన తరువాత మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టటంతో ఈఘటన జరిగింది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా ఏడుకొండలు, విజయలక్ష్మీ,గణేశ్, కారు డ్రైవర్ యార్లగడ్డ సుధాకర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు. మరోప్రమాదంలో భద్రాచలం నుంచి రాజమండ్రి వైపుకు వెళుతున్న లారీ నందిపాడు సమీపంలో బోల్తా పడగా డ్రైవర్,క్లీనర్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి.

యువకుడిపై దాడి.. చికిత్స పొందుతూ మృతి

రఘునాథపాలెం: దాడి ఘటనలో చికిత్స పొందుతున్న యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది. రఘునాథపాలెం మండల కేంద్రానికి చెందిన ఈలప్రోలు రమణ కుమార్తెకు అల్లుడు రంజాన్ వాలీ మొదటి తలాక్ నోటీసు పంపించాడు. ఆయన ఖమ్మంలో ఉంటున్నాడు. గురువారం అల్లుడు రంజాన్‌వలి కుటుంబ సభ్యులు రఘునాథపాలెంలోని రంజాన్‌వలి సొంత ఇంటికి వచ్చారు. మీవాళ్లను పిలిపించు మాట్లాడదామని భార్యతో చెప్పాడు. దీంతో రమణ కుటుంబ సభ్యులు శనివారం వెళ్లి మాట్లాడుతున్నారు. వారితో మాట్లాడుతుండగానే రంజాన్‌వలి, రమణ కుమారుడు ఉపేందర్ తలపై మంచంకోడుతో కొట్టాడు. హిమామ్‌వలి గౌరయ్య చెయ్యిపై కొట్టడంతో చెయ్యి విరిగింది. మిగతా కుటుంబ సభ్యులు వారిపై దాడి చేశారు. రమణ కుమారుడు ఉపేందర్‌ను ఖమ్మం ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ గోపీ తెలిపారు.

బ్లాక్‌మార్కెట్‌కు సబ్సిడీ సిలెండర్లు

జనావాసాల మధ్య గ్యాస్ రీఫిల్లింగ్

ఒక్కోసిలెండర్ రూ.1000 వరకు అమ్మకం

టాస్క్‌ఫోర్స్ దాడిలో 73 స్వాధీనం



నిందితులతో స్వాధీనం చేసుకున్న సిలెండర్లు

ఖమ్మంక్రైం: సబ్సిడీ గ్యాస్‌బండలతో అక్రమార్కులు దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. కొందరు చిన్నబండల్లో నింపుతూ, మరికొందరు ఇవే బండలను అదనపు ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకోసం జనావాసాల నడుమే ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ మాఫియాలో కొందరు వ్యాపారులతోపాటు గోదాముల నుంచి గ్యాస్‌ను ఇళ్లకు చేరవేసే కొందరు సిబ్బంది భాగస్వాములుగా ఉన్నారు. శనివారం టాస్క్‌ఫోర్స్ దాడిలో ఖమ్మంలో ఏకంగా తొమ్మిదిచోట్ల 73సిలెండర్లు దొరికాయి. కమాన్ బజార్, కస్బాబజార్, గాంధీ చౌక్ ఇలాంటి అత్యంత జనసమ్మర్ధం గల ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకర పనులకు తెగబడుతుండటం గమనార్హం. గ్యాస్ రీఫిల్లింగ్ చేసే క్రమంలో ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే జరిగే నష్టం ఊహించటం కష్టం.ఎటువంటి జంకు లేకుండా రీఫిల్లింగ్‌కు పాల్పడుతున్నారు. పెద్ద గ్యాస్ సిలిండర్‌ను చిన్న సిలిండర్‌పై బోర్లించి ప్రత్యేక పైప్ ద్వారా పై బండలోని గ్యాస్‌ను అడుగున ఉండే చిన్న సిలిండర్‌కు ఎక్కిస్తారు. ఈక్రమంలో పెద్ద సిలిండర్ నుంచి గ్యాస్ లీకై గాల్లో కలుస్తుంటుంది.. ఈ సమయంలో అక్కడ అగ్గిపుల్లలు వెలిగించినా, స్విచ్చులు వేసినా పెద్ద ప్రమాదం వాటిల్లుతుంది. ఈ క్రమంలో భవనాలు కూలేవీలుంది. సమీపంలోని మనుషుల ప్రాణాలకు ముప్పు కలుగుతుంది. కేజీ గ్యాస్‌ను రూ.110 నుంచి డిమాండ్‌ను బట్టి రూ.150వరకు విక్రయిస్తున్నారు. సాధారణ సిలిండర్‌లో 14 కిలోల గ్యాస్ ఉంటుంటుంది. దానినుంచి కిలోల చొప్పున ఎక్కిస్తుంటారు. గ్యాస్ సదుపాయం లేని వారు, విద్యార్థులు, ఇలాంటి చిన్నచిన్న సిలిండర్లను వినియోగిస్తున్నారు. వారికోసం నగర వ్యాప్తంగా రీఫిల్లింగ్ సెంటర్లు గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. పేదలకు పంపిణీ కావాల్సిన సబ్సిడీ సిలిండర్లను అక్రమార్కులు రీఫిల్లింగ్ కేంద్రాలకు దారి మళ్లిస్తున్నారు. ఇళ్లకు చేరవేసే గ్యాస్ సిలిండర్ల నుంచి కొంత గ్యాస్‌ను గుట్టు చప్పుడు కాకుండా తీసి వేరే సిలెండర్లలో నింపుతున్నారు వాటిని రీఫిల్లింగ్‌దారులకు విక్రయిస్తున్నారు. సంబందిత గ్యాస్‌డీలర్ల నుంచి వినియోగదారులకు గ్యాస్‌ను చేరవేసే వారిలో కొందరు ఈపనులకు పాల్పడు తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పేదలకు చేరాల్సిన సబ్సిడీగ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ చిల్లరగా విక్రయిస్తున్నారు. ఇందుకు పోలీస్‌ల శాఖ కానీ ఇటు సివిల్ సప్లైశాఖల సహకారంతో ఏళ్ల తరబడి ఈ అక్రమం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఇలా తతంగం ఖమ్మంలో ఏళ్ల తరబడి ఖమ్మం నగరంలో దాదాపు పదిహేను ఇరవై చోట్ల ఈ దందా జరుగుతున్నా సంబందిత శాఖలు చోద్యం చూస్తున్నాయి.

73 సిలెండర్లు స్వాధీనం

నగరంలో గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేసి 73 వంటగ్యాస్ సిలుండర్లను స్వాధీనం చేసుకున్నారు. సీఐలు సదాని రంజన్, ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు కమాన్ బజార్, గాంధీచౌక్, ఖానాపురం హవేలి తదితర తొమ్మిది చోట్ల తనిఖీలు జరిపారు. రీఫిల్లింగ్ నిర్వహిస్తున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. 30పెద్ద, 43చిన్నసిలెండర్లను స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజులుగా జిల్లా వ్యాప్తం గా అక్రమ దందా లపై ఉక్కు పాదం మోపుతున్న టాస్క్‌ఫోర్స్ గ్యాస్ రీఫిల్లింగ్ మాఫియాపై దృష్టి సారించటంతో పెద్ద ఎత్తున దందా బయట పడింది.

పీడీ యాక్టు నమోదు చేస్తాం

● ఏసీపీ ఇస్మాయిల్

అక్రమ వ్యాపారాలు, ఆహార కల్తీలకు పాల్పడితే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జ్ ఏసీపీ ఇస్మాయిల్ హెచ్చరించారు. శని వారం సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పదేపదే మందలించినా కొందరు అక్రమ దందాను వీడటం లేదన్నారు. వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. జిల్లావ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు జరిపి ఇటీవల అనేక అక్రమ దందాలను వెలికితీశామన్నారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్టవేస్తామన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	18
వందగదుల సదనం	62	43
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	14
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.00కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,000	4,600	5,000
మిర్చి	-	-	-
మిర్చి (తాలు)	-	-	-
కందులు	3,800	4,100	4,350
పెసలు	3,000	4,000	4,300
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	32	25
కొత్తగూడెం	32	25

రామాలయంలో సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం: చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకొని భద్రాచలంలో శనివారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సుదర్శన కలశ స్థాపన, ఆవాహన నిర్వహించారు. అలాగే సుదర్శన హోమం అనంతరం ప్రత్యేక ప్రసాదాన్ని సుద ర్శన స్వామికి నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు. చివరగా ఆశీర్వచనం తో సుదర్శన హోమ ప్రక్రియ పరిసమాప్తమైంది.

వైభవంగా కోదండ రాముని కల్యాణం

స్వామి వారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యో క్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలం బ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహిం చారు.

రామాలయాన్ని దర్శించుకున్న సింగరేణి కొత్తగూడెం జీఎం

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని సింగరేని కొత్తగూడెం జీఎం రమణమూర్తి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆంజనేయస్వామి ఆలయం, లక్ష్మీతాయారు ఆలయాల్లో పూజలు చేశారు. అలాగే టీఎన్‌జీవో వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహిం చారు. భద్రాచలం డివిజన్ టీఎన్జీవో అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిత్యన్నదాన పథకానికి సూర్యపేటకు చెందిన టి.రాఘవకృష్ణ, సీత దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. ముందుగా వారు స్వామి వారిని దర్శించుకొని అనంతరం విరాళం అందజేశారు.



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



రామాలయంలో సింగరేణి కొత్తగూడెం జీఎం దంపతులు

బీమాపై పాడి రైతుకు అవగాహన కల్పించండి

డాల్డా ఈవో డాక్టర్ వెంకటనారాయణ

రావిగూడెం(నేలకొండపల్లి): పాడి పశువుల బీమాపై రైతుకు పూర్తి అవగాహన కలిగించటానికి గోపాలమిత్రలు కృషి చేయాలని పశు గణాభివృద్ధిసంస్థ జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ వెంకటనారాయణ కోరారు. పాడి పశువుల బీమా పథకాన్ని శనివారం రావిగూడెంలో డాక్టర్ వెంకటనారాయణ ప్రారంభించారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ నల్లమల పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ వెంకటనారాయణ మాట్లాడారు. బీమా పథకంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుండగా రైతు 20శాతమే భరిస్తాడన్నారు. డాల్డా అధ్యక్షుడు కొర్లకుంట నాగేశ్వరరావు మాట్లాడుతూ పాడి పశువుకు బీమా చేయించుకున్న రైతు ధీమాగా ఉంటాడన్నారు. విజయా డెయిరీకి పాలు పోసే రైతులకే ప్రాధాన్యమివ్వాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ టి.సంజయ్‌రెడ్డి,సీబీఓ డాక్టర్ రావెళ్ళ వెంకటరామారావు,ఎంపీటీసీ సభ్యుడు సూరేపల్లి రామారావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ నల్లమల పుల్లయ్య, గోపాలమిత్రలు కోటయ్య, నాగేశ్వరరావు, తాజ్, ఆంజనేయులు నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ వెంకటనారాయణ

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



- జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
- ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	a	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	e	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, bread, cloak, cottage, grandma, hood
hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
చెప్పగలరా? : పాలన


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

'గూడెం'లో ట్రైనీ కానిస్టేబుళ్ల కవాతు

కొత్తగూడెంక్రైం:గణేష్ నవరాత్రి ఉత్సవాల బందోబస్తుకు వచ్చిన 140 ట్రైనీ కానిస్టేబుళ్లు శనివారం కవాతు నిర్వహించారు. వీరితోపాటు, సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ సబ్‌డివిజన్లలోని సిబ్బందితో చుంచుపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి లక్ష్మీదేవిపల్లి వరకు కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ బోయినపల్లి సురేందర్ రావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల్లో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణకు కొత్తగూడెంలో అవసరమయ్యేంత సిబ్బంది ఉన్నారన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, నిమజ్జనం సందర్భంగా ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరంలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు షుకూర్, శ్రీనివాస్, రవీందర్, అజయ్‌కుమార్, ఎస్‌ఐలు వరుణ్‌ప్రసాద్, శ్రీధర్, అంజయ్య, రమేష్, తిరుపతి, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కోళ్ల వ్యాను ఢీ.. బాలిక మృతి

దమ్మపేట: కోళ్లవ్యాను ఢీకొట్టటంతో ఓ బాలిక మృతి చెందింది. ఈ సంఘటన దమ్మపేట మండలంలోని సుదాపల్లిలో శనివారం జరిగింది. పాల్వంచ వైపు నుంచి దమ్మపేట వైపుకు కోళ్లలోడు కోసం వస్తున్న వ్యాను రోడ్డు దాటుతుండగా వాడే కావ్య(6)ను వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన కావ్యను సత్తుపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. డ్రైవర్‌ను వ్యాను ఆపకుండా వెళుతుండగా గ్రామస్తులు వెంబడించారు. గండుగులపల్లి వద్ద అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ ప్రవీణ్ కేసు నమోదు చేశారు.

పైసల వసూల్!

దుమ్ముగూడెం: రాష్ట్ర ప్రభుత్వ భూమార్పిడి విధానం కొందరు గ్రామరెవెన్యూ అధికారులకు కాసులు కురిపిస్తోంది. వారసత్వ మార్పిడి, సాదాబైనామాల పేరిట రూవేలాదిల వసూలుకు తెరతీశారు. కేవలం మండలంలోని సింగారం గ్రామం నుంచే రూ.50వేలకు పైగా సంబందిత గ్రామ రెవెన్యూ అధికారి లంచాలు వసూలు చేశారని గిరిజనులు ఆరోపించారు. పని జరిగేదెన్నడని ప్రశ్నిస్తే తమపైనే వీఆర్‌ఓ తిరగబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 24న గ్రామ సభ నిర్వాహణకు వచ్చిన వీఆర్‌ఓ పంచాయతీ కార్యాలయంలో కాకుండా తనకు నచ్చిన ఇంట్లో ఏర్పాటు చేయడం నిబందనలకు విరుద్దమని వారు తెలిపారు.

రూ.50వేలకు పైగా వసూలు

సింగారంకు చెందిన పలువురు గిరిజనులు భూ మ్యుటేషన్(మార్పిడి), సాదాబైనామాల కొరకు రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. వీటి పేరిట సింగారం గిరిజనుడు నూపా శీతయ్య వద్ద రూ5వేలు, నూప చిట్టిబాబు వద్ద రూ5వేలు, సరియం కన్నయ్య వద్ద రూ5వేలు, బుద్దుల రత్తమ్మ వద్ద రూ3వేలు, బుద్దుల సీతమ్మ వద్ద రూ2వేలను వీఆర్‌ఓ రమేష్ వసూలు చేశారని వారు చెబుతున్నారు. మరో ముప్పై మంది గిరిజనుల వద్ద నాలుగు వందల నుంచి వెయ్యి వరకు బలవంతంగా గుంజారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపితే రూలక్షలాదిల ముడుపుల వసూళ్లు వెలుగు చూస్తాయని వారు తెలిపారు.

డబ్బులివ్వందే పనికాదు

తూరుబాకలో సొంత కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సదరు వీఆర్‌ఓ లంచమివ్వకుండా ఏ ఒక్కపనీ చేయరని సింగారం గిరిజనులు 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. బాధిత గిరిజనులు శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సమస్యలను ఏకరువు పెట్టుకున్నారు. ఇటీవల కల్యాణలక్ష్మి దరఖాస్తుపై గ్రామంలో ఎటువంటి విచారణ జరపకుండా సొంత కార్యాలయానికి రప్పించుకొని సొమ్ములు దండుకున్నారని ఆరోపించారు.

చర్యలు తీసుకోవాలి: సర్పంచి

అమాయక గిరిజనుల వద్ద వేలాది రూపాయల లంచాలు వసూలు చేసిన తూరుబాక వీఆర్‌ఓ రమేష్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సర్పంచి వర్సా తిరుపతమ్మ డిమాండ్ చేశారు. ఏడాది నుంచీ రెవెన్యూ పనులకోసం వెళ్లిన వారి నుంచి లంచాలు వసూలు చేస్తుండగా, తాజాగా ఈనెల 24న సింగారంలో గ్రామసభ నిర్వాహణకు వచ్చిన వీఆర్‌ఓ భూమిపట్టాలు చేతికొస్తాయని నమ్మించి అప్పటికప్పుడే రూ15వేలు వసూలు చేశారని ఆరోపించారు. గ్రామసభ అనంతరం అక్రమంగా మందు, విందును సైతం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ముడుపుల భాగోతంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

వీఆర్‌వో ఏమంటున్నారంటే

ఎవరి నుంచీ ముడుపులు తీసుకోలేదు. గ్రామ రాజకీయ ఆధిపత్యంలో భాగంగా నాపై ఆరోపణలు చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణ బురదగా ఉండడంతో వేరొకరి ఇంటివద్ద గ్రామసభ ఏర్పాటు చేశాం. లంచాలు తీసుకుంటే ఏ శిక్షకైనా సిద్ధం

వివరాలు తెలుసుకుంటాం

● ఆర్డీఓ శివనారాయణరెడ్డి

ఈ విషయం నా దృష్టికి రాలేదు. మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటా. సాదాబైనామాల తంతు ఎప్పుడో ముగిసిందని తెలిపారు.


వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న సర్పంచ్

మీరంటే.. మీరు!

- **లబ్ధిదారుల ఇష్టం మేరకే కొనుగోళ్లు**
- **అధిక ధరలతో మాకు సంబంధం లేదు**
- **ఆంధ్రజ్యోతితో ఎక్సైజ్ సీఐ జయశ్రీ**

దుమ్ముగూడెం: గుడుంబా పునరావాసం పథకంలో అధిక ధరలతో యూనిట్ల కొనుగోలు ఆరోపణలపై అధికారులు ఎవరికి వారే తప్పించుకుంటున్నారు. ఒక్కో యూనిట్ కొనుగోలును బహిరంగ మార్కెటుతో పోలిస్తే రూ.40వేల నుంచి రూ.50వేల వరకు అధిక ధరలు చెల్లించారు. ఈనేపథ్యంలో మూడు రోజులుగా 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఎక్సైజ్ శాఖకు సంబందించిన పథకం కావడంతో వారిదే కీలకపాత్రని ఎంపీడీవో ఇప్పటికే వివరణ ఇచ్చారు. కాగా కొనుగోలులో మాది కేవలం ప్రేక్షకపాత్రేనని ఎక్సైజ్‌శాఖ సీఐ తాజాగా సెలవిచ్చారు. దీంతో పథకం అమలు తీరుపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

ఈ ప్రశ్నలకు బదులేది?

లబ్ధిదారులకు సమీపంలోనున్న భద్రాచలం హోల్‌సేల్ మార్కెట్‌ను వదిలి మణుగూరులో ఎందుకు కొనాల్సి వచ్చింది? నిజంగా లబ్ధిదారుల కోరిక, అవసరాల మేరకే కొనుగోళ్ల ధరను చెల్లించారా.....బహిరంగ మార్కెటు కంటే అధిక ధరలు ఎందుకు చెల్లించల్సి వచ్చింది.. కొనుగోలులో కీలకపాత్ర వహి ంచింది ఏశాఖ.....అనేవిషయాలు ముఖ్యంగా తేలాల్సి ఉంది. పథకానికి సంబంధం లేని శాఖ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిపితే ముడుపుల బాగోతం బయటపడే అవకాశం కన్పిస్తోంది.కేవలం చేతిరాత బిల్లులను మా త్రమే లబ్దిదారుల చేతికివ్వడం. అదికూడా కి రాణా దుకాణం పేరుగానీ, ప్రభుత్వ అధీకృత బిల్లులను ఇవ్వకపోవడానికి గల కారణాలు కొనుగోళ్లలో పాల్గొన్నఅధికారులకే తెలియాల్సి ఉంది.

భయపడుతున్న లబ్ధిదారులు

ఆంధ్రజ్యోతిలో వరస కథనాలు ప్రచురితమవుతున్న నేపథ్యంలో..అధికారులు తమ వద్దకు వచ్చి తమకు అనుకూలంగా చెప్పాలని ఒత్తిడి చేస్తారేమోనని లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే తమపై ఎక్సైజ్ కేసులుండగా....భవిష్యత్‌లో ఇబ్బందులకు గురిచేస్తారేమోనని భయపడుతున్నారు. పథకం పూర్తి ఉచితం కావడంతో యూనిట్లకు అధిక ధరల చెల్లింపుతోపాటు, అవసరం లేని వాటిని అంటగట్టినా లబ్ధిదారులు మాట్లాడకుండా ఉండడం కారణంగా కనిపిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని అధిక ధరల చెల్లించి భారీగా వెనకేసుకున్నారనే ఆరోపణలున్నాయి.

కొనుగోళ్లతో మాకు సంబంధం లేదు

● సీఐ జయశ్రీ

గుడుంబా పునరావాస పథకం యూనిట్ల కొనుగోళ్ల విషయంలో తమ శాఖకు ఎటువంటి సంబందం లేదని సీఐ జయశ్రీ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆమె మాట్లాడుతూ లబ్ధిదారుల ఇష్ట ప్రకారమే యూనిట్లు అందజేశామని అన్నారు. అధిక ధరలకు కొంటున్నారా......ఏయే రకాల సరుకులు తీసుకుంటున్నారనేవి తమకు అవసరం లేని విషయాలని తెలిపారు. ఎక్సైజ్‌శాఖ సిబ్బంది తప్పు వుంటే ఫిర్యాదు చేయాలని అన్నారు. కొందరు లబ్ధిదారులకు రూ. రెండు లక్షల యూనిట్‌లో మినహాయించిన నగదు విషయమ్మై సమాధానమిస్తూ వాటిని రిఫ్రిజరేటర్, ఇతర కొనుగోళ్ల కోసం దాచి ఉంచామన్నారు.

మేకల కొను'గోల్‌మాల్'!

- **'పునరావాసం'లో ఇష్టారాజ్యం**
- **పక్కదారి పట్టిన సర్కారు సొమ్ము**

దుమ్ముగూడెం: ఒక పక్క కిరాణా కొనుగోలులో కమీషన్ల తీసుకున్నారని ఎక్సైజ్ శాఖ అధికారుల తీరుపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పశువుల యూనిట్లదీ అదే పరిస్థితి కన్పిస్తోంది. అత్యధిక ధరలకు పశువులను కొనుగోలు చేశారు. ఇన్సూరెన్సు, కిరాయిల పేరిట మరో రూ.20వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చులు చూపించారు. దీంతో ప్రభుత్వం నుంచి పూర్తి లబ్ధి అందలేదని గిరిజనులు వాపోతున్నారు. కమీషన్ల మాయాజాలం ఉండొచ్చని ఆరోపిస్తున్నారు.

అత్యధిక ధరల ఆంతర్యమేమిటో?

మేకల యూనిట్ కొనుగోలులో రూ.40వేల నుంచి రూ.50 వేల వరకు అధిక ధర చెల్లించి కొనుగోలు చేయించారని కె.లక్ష్మీపురం లబ్ధిదారుడు పోలూరి వెంకన్న వాపోయాడు. ఏడాది వయస్సున చిన్నపాటి మేకపిల్ల ఒక్కో దానికి రూ.5,500 ధరకు చంద్రుగొండ సంతలో ఒక మధ్యవర్తి వద్ద కొనిపించారని తెలిపాడు. మొత్తం ముప్పైమూడు శాల్తీల మేకలను కొనిపించగా....వాటిలో కేవలం నాలుగు మాత్రమే పెద్దవి కాగా మిగతావన్నీ ఒక ఏడాది పిల్లలేనని తెలిపాడు. ఐదు నెలల మేకపోతుకు కూడా అదే ధర చెల్లించారని వాపోయాడు. అందజేసిన యూనిట్‌లో ఒక్కో మేక ధర కేవలం రూ. రెండు వేల నుంచి రూ. మూడు వేల మధ్యనే ఉంటుందని అన్నారు. రవాణా, ఇన్స్యూరెన్సు పేరిట రూ.20వేలను మినహాయించుకున్నారని తెలిపాడు. వేటికీ సమగ్రమైన లెక్కలు చూపించకపోవడం గమనార్హం. నేటికీ ఇన్స్యూరెన్సు ట్యాగులు వేయకపోగా.....కొన్నింటికి పారుడు రోగం సోకిందని ఫోను చేసినా వైద్యాధికారి పట్టించుకోవడం లేదని వెంకన్న ఆరోపించారు.


పారుడు వ్యాధి సోకిన మేక

అంత ధర చేస్తాయా?

తనకు మూడు గేదెలను ఉండి భీమవరంలో కొని ఇచ్చారని బండారుగూడెం లబ్ధిదారురాలు కుంజా గోపమ్మ తెలిపింది. మూడు గేదెల ధర, ఇన్స్యూరెన్సు, రవాణా చార్జీలు కలిపి మొత్తం రూ.రెండు లక్షలకు సరిపెట్టారని తెలిపింది. ఒక్కరూపాయి కూడా మిగలలేదని వివరించింది. మూడింటి లో కేవలం ఒకటి మాత్రమే పాడిదికాగా, మిగతా రెండూ మరో మూడు నెలల దాకా ఈనవు. యూనిట్ కొనుగోలులో తనకు పూర్తి స్థాయి న్యాయం జరగలేదని గోపమ్మ వాపోయింది.

మార్గదర్శక సూత్రాలు లేకపోవడమే

యూనిట్ల కొనుగోలులో సరైన మార్గనిర్దేశక సూత్రాలు లేకపోవడం కారణంగా కమీషన్ల దందాకు తెరలేచిందనే ఆరోపణలున్నాయి. కిరాణా దుకాణం నిర్వాహణకు బడ్డీ ఏర్పాటుకు, పశువుల పెంపకానికి షెడ్డు ఏర్పాటుకు యూనిట్‌లో కొంత మేర బడ్జెట్ కేటాయిస్తే బాగుండేదని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. యూనిట్ల కొనుగోలులో కమీషన్ల సంగతి బయట పెడితే అధికారులు తమను ఇబ్బంది పెడతారేమోనని లబ్ధిదారులు భయపడుతున్నారు. కొనుగోళ్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిస్తే ముడుపుల దందా బయటపడుతుందని కొందరు లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

దంపతుల మధ్య పరిహారం చిచ్చు

● భర్తపై కిరోసిన్ పోసిన భార్య

అశ్వారావుపేట రూరల్/ టౌన్: పోలవరం పరిహారం నగదు విషయంలో దంపతుల మధ్య గొడవకు దారి తీసింది. చినికిచినికి గాలివానలా మారింది. చివరకు భర్తపై భార్య కిరోసిన్ పోసింది. అశ్వారావుపేట మండలంలోని దబ్బతోగు గ్రామానికి చెందిన కనుముల రాముడు అనే గిరిజనుడు దివ్యాంగుడు ఉన్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని వేలేరుపాడు మండలం యడవల్లిలో భూమి ఉంది. పోలవరం పరిహారం కింద కొద్దిరోజులు క్రితం దాదాపు రూ.16.50లక్షలు వచ్చింది. రాముడు అన్నదమ్ములు పంచుకోగా ఒక్కొక్కరికి రూ.5.5లక్షల చొప్పున వచ్చింది. ఈ నగదును ఇతరకుల వడ్డీలకు ఇస్తూ వచ్చారు. తనకు ఇష్టంలేని వారికి అప్పుగా నగదును ఇస్తున్నాడని, తాగి డబ్బులను ఇష్టానుసారం పాడుచేస్తున్నాడనే కోపంతో భార్య లక్ష్మీ శనివారం రాత్రి ఘర్షణకు దిగింది. ఇద్దరి మధ్య వాగ్వాదం జరగటంతో ఆగ్రహించిన లక్ష్మీ ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసి నిప్పంటించింది. ఒంటిపై పలుచోట్ల శరీరం పూర్తిగా కాలిపోయింది.గ్రామస్తుల సమాచారంతో తీవ్రగాయాలపాలైన రాముడిని 108ద్వారా అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యంకోసం ఖమ్మం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

లాభాల్లో ఖమ్మం
రీజియన్ రెండోస్థానం

ఏన్కూరు: రాష్ట్రంలోనే ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లాభాల్లో రెండోస్థానంలో ఉందని ఖమ్మం డివిజనల్ మేనేజర్ జగన్ అన్నారు. శనివారం ఆయన ఏన్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈఏడాది ఏప్రిల్ నుంచి జూలై వరకు రూ.ఐదున్నరకోట్లు లాభాలు ఉన్నాయని తెలిపారు. ఖమ్మం నుంచి భద్రాచలం, ఖమ్మం నుంచి సూర్యాపేట, ఖమ్మం నుంచి కోదాడ, ఇల్లెందు నుంచి కొత్తగూడెం, భద్రాచలం నుంచి వెంకటాపురం రూట్లలో రోజూ ఉదయం ఆరుగంటల నుంచి పదిన్నరగంటల మధ్య బస్‌స్టేజీల్లో బస్సులు ఆపి ప్రయాణికులను పిలిచి ఎక్కించుకుంటున్నట్లు తెలిపారు.

21గనిలో రెండు షిఫ్టుల విధానం

- రాత్రి షిఫ్టును రద్దుచేసిన యజమాన్యం
- అయోమయంలో కార్మికులు
- పూర్తి స్థాయిలో కొనసాగించాలి: టీబీజీకేఎస్

ఇల్లెందుటౌన్: సింగరేణి ఇల్లెందుఏరియా 21ఇంక్లైన్ గనిలో యాజమాన్యం రెండు షిఫ్టుల విధానాన్ని ప్రవేశపెట్టింది. ముందస్తు సమాచారం లేకుండా యాజమాన్యం ఆకస్మాత్తుగా ఈవిధానం ప్రకటించడంతో కార్మికులు అయోమయానికి గురయ్యారు. ఈ మైన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలోనే మూసివేస్తామని యాజమాన్యం ప్రకటించినా.. కార్మికసంఘాల ఆందోళనల ఫలితంగా తిరిగి ప్రారంభించింది. గతనాలుగు నెలలుగా మైన్‌కు ఉత్పత్తి లక్ష్యం లేకుండా యాజమాన్యం అరకొరగానే ఉత్పత్తిసాగింది. రెండేళ్లలో సుమారు 200 మంది కార్మికులకుబదిలీ చేసింది. ప్రస్తుతం 21ఇంక్లైన్‌లో సుమారు 500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. మూడు షిఫ్టుల్లో సరిపడా కార్మికులు లేకపోవడంతో ఉన్న కార్మికులపైనే పని భారం మోపింది. ప్రతినెలా సుమారు 10మంది కంటే తక్కువ కాకుండా కార్మికులుపదవీ విరమణ పొందుతుండటంతో కార్మికులసంఖ్య గణనీయంగానే తగ్గిపోయింది. ఇతర ప్రాంతాల నుంచి బదిలీపై తీసుకురాకుండా యాజమాన్యం మూడు షిఫ్టుల విధానాన్ని రద్దు చేసి కేవలం ఉదయం, మధ్యాహ్నం షిఫ్టులను మాత్రమే కొనసాగించేందుకు నిర్ణయించింది. అయితే ఇండస్ట్రియల్ డిస్పూట్‌యాక్ట్ ప్రకారం భూగర్భ గనుల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నా ముందస్తుగా లేబర్ అధికారులతో పాటు కార్మిక యూనియన్లతో కూడా చర్చించాల్సి ఉన్నా.. యాజమాన్యం అవేమి చేపట్టకుండానే ఏకంగా రాత్రి షిఫ్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2019 వరకు 21ఇంక్లైన్‌ను కొనసాగిస్తామని ప్రకటించిన యాజమాన్యం కొద్ది నెలల్లోనే మళ్లీ మూసివేతకు రంగం సిద్ధం చేస్తోందని కార్మికులంటున్నారు. ఇల్లెందు ఏరియాలో నూతన గనులు ఏర్పాటు చేసేవరకు ఈ గనిని కొనసాగించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.



ఇల్లెందు 21ఇంక్లయిన్ గని ప్రదేశం

21ఇంక్లైన్‌ను కొనసాగించాలి

21ఇంక్లైన్‌ను పూర్తిస్థాయిలో కొనసాగించాలని టీబీజీకేఎస్ ఇల్లెందు బ్రాంచ్ కార్యదర్శులు ఎస్వీ రమణ, అంకి రామ్మూర్తి డిమాండ్ చేశారు. యాజమాన్యం ఎలాంటి ప్రకటనలు లేకుండానే మూసివేతకు కుట్రపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాత్రి షిఫ్టును రద్దు చేయకుండా గతంలో 21ఇంక్లైన్ నుంచి బదిలీ చేసిన 200 మంది కార్మికులను తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

హరితహారం
లక్ష్యాన్ని చేరుకున్న సింగరేణి

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: తెలంగాణాకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటాలని పెట్టుకున్న లక్ష్యాన్ని సింగరేణి శనివారం చేరుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కే. చంద్రశేఖర్ ఆలోచన మేరకు తెలంగాణకు హరితహారంలో భాగంగా రాష్ట్రంలో 20శాతంగా ఉన్న అడవులను 33శాతంగా పెంపుదల చేయడానికి సంకల్పించి ఈ ఐదేళ్లలో సుమారు 2.3 కోట్ల మొక్కలు నాటడానికి ప్రణాళిక చేశారు. సింగరేణిలో గడిచిన రెండేళ్లుగా ఒక కోటి యాభై లక్షల మొక్కలు నాటారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న కోటి మొక్కలను కేవలం 46 రోజుల్లో సాధించారు.

అభినందనలు తెలిపిన సీఎండీ

కోల్‌బెల్ట్ వ్యాప్తంగా హరితహారం కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టి కోటి మొక్కలు నాటాలనే లక్ష్యాన్ని సాధించడంలో విశేష కృషి చేసిన సింగరేణీయులకు కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, స్థానిక ప్రజలకు, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థులకు, ముఖ్యంగా సింగరేణి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారికి సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాటిన అన్ని మొక్కలను కూడా సంరక్షించడానికి కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేత శేషయ్య

అవగాహనలేని టీబీజీకేఎస్‌తో
కార్మికులకు కడగండ్లు

- ఏఐటీయూసీ నేత శేషయ్య

ఇల్లెందు: కార్మిక సమస్యలు, చట్టాలపై అవగాహనలేని టీబీజీకేఎస్ నాయకుల మూలంగా ఐదేళ్లుగా సింగరేణి కార్మికులు కడగండ్ల పాలయ్యారని, రానున్న సింగరేణి ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రలోభాలతో మోసగించే కుట్రలు చేస్తున్నారని ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ ఉపప్రధాన కార్యదర్శి శేషయ్య ఆరోపించారు. శనివారం రాత్రి స్థానిక కార్యాలయంలో జరిగిన యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వేజ్‌బోర్డులో అనేక అంశాలపై కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని ఆరోపించారు. యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య మాట్లాడుతూ సింగరేణి గుర్తింపుసంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించబోతుందని ఎవరెన్నికుట్రలు చేసినా, కుప్పిగంతులు వేసినా ఇల్లెందులో ఆరోసారి కూడా తమ సంఘం ఘనవిజయం సాధిస్తుందని దీమా చేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ బానశ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు రాజారావు, నాగేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు, రాజేశ్వర్‌రావు, సీపీఐ నాయకులు బందం నాగయ్య, బోళ్లసూర్యం, దేవరకొండ శంకర్ పాల్గొన్నారు.

టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడిగా రామారావు

కొత్తగూడెం టౌన్: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్‌జీఓఎస్) జిల్లా అధ్యక్షుడిగా అమరనేని రామారావు ఎన్నికయ్యారు. శనివారం కొత్తగూడెం లోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన టీఎన్‌జీవోఎస్ ముఖ్య సమావేశంలో రాష్ట్ర నాయకుడు ఉపేందర్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ ఈ ఎన్నికను నిర్వహించారు. కార్యదర్శిగా బాలకృష్ణను ఎన్నుకున్నారు. రాష్ట్రస్థాయికి చెందిన కమిటీ, జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రామయ్య, విజేత, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న రామారావు



ఆటను ప్రారంభించి,ఆడుతున్న పర్సనల్ మేనేజర్

జర్నలిస్ట్ క్రీడలు ప్రారంభం

మణుగూరు రూరల్: జర్నలిస్ట్ డే (సెప్టెంబర్ 6)ను పురస్కరించుకొని మణుగూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలను సింగరేణి మణుగూరు ఏరియా పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం శనివారం ప్రారంభించారు. పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రీడలతో రోజువారి ఒత్తిడి నుంచి కొంత ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సింగరేణి వెల్ఫేర్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పూజారి చందు, ప్రధానకార్యదర్శి జగన్నాథరాజు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియా సభ్యులు మయ్యా శ్రీనివాస్, రాయసాబ్, పొనగంటి కృష్ణ, షాబీర్, దామెర్ల వెంకన్న, చెరుకుమల్లి నరేష్, సతీష్, బాబీ, షాబీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మణుగూరు: మణుగూరు-సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛపక్వాడ్‌లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, వెల్ఫేర్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, పర్యావరణ శాఖ అధికారి నాగేశ్వరరావు హాజరయ్యారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ మాట్లాడారు. పక్షోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, పారిశుధ్యం, ఆసుపత్రులు, పాఠశాలలు, కాలనీలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, సేవా సభ్యుడు రాయుడు సీతారామ్ పాల్గొన్నారు.



చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

జిల్లాలో 1.86 లక్షల మంది చిన్నారులకు ఎంఆర్ టీకాలు

జూలూరుపాడు: జిల్లాలో ఏడురోజుల్లో 1.86 లక్షల మంది చిన్నారులకు మిజిల్స్ రుబెల్లా టీకాలు వేశామని జిల్లా వైద్యశాఖ సర్వేలెన్స్ అధికారి రమేష్ తెలిపారు. శనివారం జూలూరుపాడు, సాయిరాంతండాలో ఆయన పర్యటించి టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడు రోజుల పాటు, వైద్య సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులకు టీకాలు వేశారన్నారు. మొత్తం 2.66 లక్షల మందికి టీకాలు వేయాల్సిఉండగా.. 1.86 లక్షల మందికి వేశామన్నారు. సెప్టెంబర్ 14 వరకు వైద్య సిబ్బంది పర్యటించి మిగిలిన 80 వేల మంది చిన్నారులకు టీకాలు వేస్తారన్నారు. ఇంకా మిగిలిన చిన్నారులకు ఉంటే 15 నుంచి 25 వరకు గ్రామాల్లో పర్యటించి స్వీప్‌అవుట్ ప్రోగ్రామ్ క్రింద 15 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ టీకాలు వేస్తామన్నారు.

కేటీపీఎస్ ఎదుట
ఇంజనీర్ల నిరసన

కేటీపీఎస్(పాల్వంచ): తెలంగాణలోని విద్యుత్‌శాఖలో ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఇంజనీర్ల ఉద్యోగోన్నతులను రద్దుచేయాలని జెన్కో అధికారుల ప్రయత్నాలు విరమించుకోవాలని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుబాణోత్ మంగీలాల్ హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా 105మంది ఇంజనీర్లు ఉద్యోగోన్నతి పొందారని చీఫ్ ఇంజనీర్ మొదలు ఏడీఈ వరకూ అనేక మంది రెండు నెలల వేతనాలు పొందాక ఆంధ్ర ఇంజనీర్ల ఒత్తిడికి తలొగ్గిన అధికారులు ఉద్యోగోన్నతులను రద్దుచేయాలనే ఆలోచనకు రావటం దారుణమన్నారు. ఒక వేళ రద్దుచేస్తే తెలంగాణ వ్యాప్తం గా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈసందర్భంగా కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఇంజనీర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆంధ్రా ఇంజనీర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈకార్యక్రమం లో నాయకులు పీవీ రావు, పవన్‌కుమార్, అన్వర్‌పాషా, మధుబాబు, బ్రహ్మాజీ, సతీష్, జయభాస్కర్, నరేందర్, ఉమా మహేశ్వరావు, శామ్యూల్, శ్రీకాంత్, ఉదయ్, యాస్మిన్, రిజ్వానా, పావని, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో నినాదాలు చేస్తున్న ఇంజనీర్లు

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

అశ్వారావుపేట రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.మోహన్‌లాల్ డిమాండ్ చేశారు. మండలంలోని అనంతారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ ఒకటిన రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉపాధ్యాయులంతా తలపెట్టిన సామూహిక సెలవుకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

కొలువుదీరిన గణనాథులు


చంద్రుగొండలో..


ములకలపల్లిలో పూజలు


అశ్వారావుపేట మండలం జమ్మిగూడెంలో..

- భక్తిశ్రద్ధలతో నవరాత్ర మహోత్సవాలు ప్రారంభం
- గ్రామాల్లో సందడి వాతావరణం
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు భక్తుల నుం చి విశేష పూజలు అందుకున్నారు. రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించిన మండపాల్లో శుక్రవారం గణనాథుల విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రులు పూజలు చేసేందుకు కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్: అశ్వారావుపేట పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లోని వాడవాడలా వినాయక చవితి వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. అశ్వారావుపేటలో దాదాపు 50చోట్ల వినాయకుడి విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. పలు చోట్ల పదేళ్లలోపు చిన్నారులే విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటల మీద కూర్చుని పూజలు నిర్వహించారు. అశ్వారావుపేట గణపతి ఆలయంలో ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పూజలను ప్రారంభించారు. నారాయణపురంకాలనీలో జరిగిన పూజల్లో తాటి పాల్గొన్నారు. కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు రాంబాబు, సర్పంచ్ తోడెం నాగేశ్వరరావు, ఎంపీటీసీ చిన్నంశెట్టి పల్లవి, ఆకుల శ్రీను, సుబ్బారావు, సతీశ్, చిన్నంశెట్టి వాసు, రామకృష్ణ, వెంకటనరసింహం, మహేశ్, ఫణి, పాల్గొన్నారు.


అశ్వారావుపేటలో పూజలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దమ్మపేట: మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు శుక్రవారం గ్రామాల్లోని వాడవాడల భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలపాలను అందంగా అలంకరించి గణనాథులను ప్రతిష్ఠించారు. ఈ సారి పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి విగ్రహాల వినియోగం పెరిగింది.

చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లిలో...

చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. దీంతో వాడవాడలా సందడి నెలకొంది. పలు దంపతులు పిటలపై కుర్చొని పూజలు చేశారు.

ములకలపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో గణపతులను ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.


దమ్మపేటలో పూజలు చేస్తున్న మహిళలు


అన్నపురెడ్డిపల్లిలో...


నారాయణపురం కాలనీలో...

రాష్ట్ర సరిహద్దులో పోలీస్ చెక్‌పోస్టు

అశ్వారావుపేట టౌన్: వినాయకచవితి, బక్రీద్ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రా సరిహద్దులో శనివారం పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. అశ్వారావుపేట నందమూరి నగర్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సీఐ రవికుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు చెక్‌పోస్టును ఏర్పాటు చేశామన్నారు. పండుగల అనంతరం కూడా చెక్‌పోస్టును కొనసాగిస్తామని సీఐ తెలిపారు. కార్యక్రమంలో దమ్మపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ శంకరరావు, సిబ్బంది బాబురావు, రామకృష్ణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'17న విమోచన దినం నిర్వహించాలి'

దమ్మపేట: ప్రభుత్వం సెప్టెంబరు 17తేదీను తెలంగాణ విమోచన దినంగా అధికారింగా నిర్వహించాలిని బీజేపీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ భద్రకాళికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుక్కా గంగాధర్, ఉడతనేని విశ్వేరరావు, రాసూరి వరలక్ష్మి, కొలికపోగు ముసలయ్య పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సొసైటీ చైర్మన్‌కు పలువురి పరామర్శ

చంద్రుగొండ: అనారోగ్యానికి గురైన గానుగపాడు సొసైటీ చైర్మన్ గోపాలరావును శనివారం పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన గోపాలరావును పలువురు పరామర్శించి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బాలు, రంగా, బగ్గా, రమేష్, బీలు, కోటేశ్వరావు, తోప్యా తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో నవగ్రహ చండీహోమం

అశ్వారావుపేట టౌన్: అశ్వారావుపేట భద్రాచలం వెళ్లే మార్గంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పట్టణానికి చెందిన 60మంది భక్తులు గణపతి మాలను ధరించి హోమాలు నిర్వహిస్తున్నారు. పదకొండు రోజుల పాటు హోమాలు, ప్రత్యేక పూజలు జరగనున్నాయి. పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు చల్లపల్లి ప్రసాద్‌శర్మ, కమిటీ బాధ్యులు తోట సత్యనారాయణ, ఆంజనేయులు, సత్యనారాయణ, పచ్చా సత్యనారాయణ, రేపాక వెంకటరావు, కురిశెట్టి నాగబాబు, రాంబాబు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

'డబుల్' ఇళ్లు మంజూరు

నియోజకవర్గానికి 600 గృహాలు కేటాయించిన ప్రభుత్వం

రూ. 30కోట్ల పనులకు టెండర్లు పిలిచిన ఐటీడీఏ అధికారులు

అశ్వారావుపేట రూరల్: ప్రభుత్వం రెండవ దశలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. నియోజకవర్గానికి మొదటిదశలో మండలానికి 100ఇళ్ల చొప్పున నాలుగు వందల ఇళ్లు మంజూరయ్యాయి. కాగా రెండవ దశకు సంబంధించి నియోజకవర్గంలోని అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ మండలాలకు 200 ఇళ్ల చొప్పున 600 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి మండలాలకు త్వరలో ఇళ్లు మంజూరుకానున్నాయి. అశ్వారావుపేట మండలంలోని రామన్నగూడెం, అశ్వారావుపేట, నారాయణపురం, అనంతారం, పేరాయిగూడెం, అచ్యుతాపురం, కేసప్పగూడెం, మద్దికొండ, తిరుమలకుంట, మామిళ్లవారిగూడెం, ములకలపల్లి మండలంలో తిమ్మంపేట, పాత గంగారం, ముత్యాలంపాడు, సీతాయిగూడెం, గండిప్రోలు, కమలాపురం, కంపగూడెం, రింగిరెడ్డిపల్లి, తాళ్లపాయిలో గ్రామాల్లో 20చొప్పున ఇళ్లను నిర్మించనున్నారు. చంద్రుగొండ మండలంలో మాత్రం కొన్ని గ్రామాలకు అధికంగా ఇళ్లు మంజూరయ్యాయి. మద్దుకూరు, తుంగారానికి 30చొప్పున, చంద్రుగొండ, పోకలగూడెంలో 40చొప్పున, గానుగపాడు, రావికంపాడు, సీతాయిగూడేనికి 20చొప్పున 200ఇళ్లు మంజూరయ్యాయి. మూడు మండలాల్లో 600 ఇళ్లు మంజూరుకాగా ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు టెండర్లు పిలిచారు. ఒక్కో ఇంటిని రూ.5లక్షల చొప్పున రూ.30 కోట్ల వరకు వెచ్చించి ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఇక ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన భూమిని ఇప్పటికే గ్రామాల్లో గుర్తించారు. దీనికి సంబందించిన ప్రక్రియ పూర్తికావటంతో నిర్మాణాలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని, టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని ఐటీడీఏ డీఈఈ గోపాలరావు తెలిపారు.


అశ్వారావుపేట, రామన్నగూడెంలో ఇళ్లు నిర్మించే ప్రదేశం

'సమన్వయంతో పండుగలు జరుపుకోవాలి'

దమ్మపేట: సమన్వయంతో పండుగలను జరుపుకోవాలని అశ్వారావుపేట సీఐ రవికుమార్ సూచించారు. పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులతో దమ్మపేట ఎస్ఐ ప్రవీణ్‌తో కలసి సమావేశమయ్యారు. సీఐ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం, బక్రీద్ సెప్టెంబరు 2వ తేదీన వచ్చాయని సమన్వయంతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.

చిన్నారులకు టీకాలు

అశ్వారావుపేట రూరల్: గుమ్మడివల్లి, వినాయకపురం పీహెచ్‌సీల పరిధిలోని పలు గ్రామాల్లో టీకాల కార్యక్రమం జరిగింది. రెండువేల మంది చిన్నారులకు టీకావేశారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లిలో మదర్ థెరిస్సా జయంతిని మదర్‌థెరిస్సా సేవా సమితి యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో తహసీల్దార్ మాలతి పాల్గొని కెక్ కట్ చేసి ఆమే చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు నున్నా బుజ్జి కృష్ణ, వార్డెన్ రాంబాబు, పర్సా. వెంకటేశ్వరావు, వనమా గాంధీ, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్‌చేస్తున్న తహసీల్దార్ మాలతి

వరి పంటను పరిశీలించిన ఏఈవోలు

అశ్వారావుపేట రూరల్: మండలంలోని పేరాయిగూడెం పలు ప్రాంతాల్లో సాగవుతున్న వరి పంటలను వ్యవసాయశాఖ ఏఈవోలు పెద్దిరాజు, షకీరా శనివారం పరిశీలించారు. వాతావరణంలో మార్పులు రావటంతో వరిలో అగ్గి తెగులు అధికంగా వస్తుంది. దీంతో పంటను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. యాజమాన్య పద్ధతులు పాటించాన్నారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

కరెంట్ అఫైర్స్

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకున్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్ల గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, ఖుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్‌ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్ట్‌లాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని

ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీమీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ▪ నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ▪ మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ▪ పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ▪ ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ▪ మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ▪ వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ▪ శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ▪ వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ▪ ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ▪ కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ▪ గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ▪ నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్ సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ▪ వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ▪ రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ▪ భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ▪ ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ▪ భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ▪ అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు
▪ పోర్ట్‌లాండ్ సిమెంట్ ▪ ఫ్లైయాష్ ▪ రంపపు పొట్టు ▪ ఇసక ▪ సిలికా పొడి ▪ రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హోటల్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.


పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 x 244 సెం.మీ)
పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18:7 (3) 14 : 15 (4) 17:8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10+25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 − 37440 − 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూ్ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in



భద్రాచలం తాతగుడి సెంటర్లో...





'ఆంధ్రజ్యోతి' ఖమ్మం యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహానికి పూజలు చేస్తున్న బ్రాంచి మేనేజర్ పుల్లారావు దంపతులు, యాడ్స్ మేనేజర్ రమేష్‌బాబు దంపతులు, హాజరైన సిబ్బంది

గణేష్ మహారాజ్‌కీ జై

జిల్లాలో వైభవంగా ప్రారంభమైన గణపతి నవరాత్రోత్సవాలు

జిల్లాలో వినాయక నవరాత్రోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో గణపతి విగ్రహాలను కొలువుదీర్చారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. లంభోధరుడి మట్టి ప్రతిమలను తమ ఇళ్లలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించమని వేడుకున్నారు. గణనాథుడిని దర్శించుకునేందుకు తెలవారుజామునుంచే భక్తులకు ఆలయాలకు చేరుకున్నారు. కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, అశ్వారావుపేట, మణుగూరుతో పాటు వాడవాడలా ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవ మండపాల్లో వివిధ రూపాల్లో గణనాథులను కొలువుదీర్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి మహారాజ్‌కి జై అంటూ నినాదాలతో ఉత్సవమండపాలను హోరెత్తించారు.

-కొత్తగూడెం సాంస్కృతికం



టేకులపల్లిలో గణపతి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



అశ్వారావుపేటలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



కొత్తగూడెం కూలీలైన్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాలు వద్ద ఏర్పాటు చేసిన భారీ విగ్రహం



కొత్తగూడెంలోని లేపాక్షి రోడ్‌లో కొలువుదీరిన 12అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం



దమ్మపేటలో...



కొత్తగూడెంలో పూజల్లో పాల్గొన్న ఎడవల్లి కృష్ణ



ఇల్లెందు ఆంబజార్‌లో 14 అడుగుల మట్టి గణపతి



కరకగూడెంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న భక్తులు



మణుగూరులో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయం దంపతులు



ఇల్లెందు పాతబస్టాండ్ ఏరియాలో...



- నేడు రేపు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో పార్లమెంటరీ కమిటీ పర్యటన
- రేణుకాచౌదరి సారథ్యంలో ఏంపీల బృందం రాక
- అడవులు, కాలుష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీపై క్షేత్రస్థాయిలో సమీక్ష

పర్యావరణ సమస్యకు పరిష్కారం లభించేనా..?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం)

జిల్లాలో అడవుల పరిస్థితి, పెరుగుతున్న కాలుష్యం, సైన్స్అండ్ టెక్నాలజీ పరిస్థితిని పరిశీలించేందుకు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి చైర్పర్సన్గా ఉన్న కేంద్ర పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆది, సోమవారాల్లో జిల్లాలో పర్యటించనుంది. క్షేత్రస్థాయి పరిశీలనతోపాటు ప్రజలనుంచి వినతిపత్రాలు, అధికారులతో సమీక్షలు నిర్వహించి వాస్తవ పరిస్థితిపై అధ్యయనం చేసి కేంద్రానికి ఈ బృందం నివేదిక సమర్పించనుంది. ఇప్పటివరకు జిల్లాలో శాసనసభ పక్ష కమిటీలు మాత్రమే పర్యటించిన సందర్భాలున్నాయి. కేంద్ర పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జిల్లాకు రావడం ఇటీవలి కాలంలో తొలిసారని చెప్పవచ్చు.

అడవులపై వేటు..

రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అడవులు అత్యధికంగా ఉన్న ప్రాంతంగా గుర్తింపు ఉంది. విభజన తరువాత భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా పూర్తిస్థాయి అడవులు, గిరిజనులు నివసిస్తున్న జిల్లాగా గుర్తింపు సాధించింది. అయితే గత రెండు దశాబ్దాలుగా జిల్లాలో అటవీ ప్రాంతం అన్యాక్రాంతమవుతోంది. ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల ప్రాంతంలో పోడు సాగుతో అడవులు అంతరిస్తున్నాయి. కలప స్మగ్లర్లు విలువైన టేకు, జిట్రేగు వంటి కలపను అక్రమంగా తరలించడం, ఇతర మారుజాతి కలపను కూడా అక్రమంగా తరలించడంతో అటవీ ప్రాంతం కనుమరుగవుతోంది. పోడు భూములకు పట్టాలిచ్చే ప్రక్రియ సాకుతో గడిచిన దశాబ్ధకాలంలో జిల్లాలో విచ్చలవిడిగా అడవులు నరికి పత్తి, కంది వంటి పంట వేస్తున్నారు. ఇలా అడవులు విధ్వంసమవుతుండడంతో పర్యావరణ సమతౌల్యం దెబ్బ తింటోంది. అటవీ జంతువులు కనుమరుగవుతున్నాయి. కిన్నెరసాని అభయారణ్యం పేరుకే పరిమితమైంది. ఇక రాజకీయ పార్టీలు పోడు పట్టాల పేరుతో భారీగా ఉద్యమాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గిరిజనులు సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని గిరిజన సంఘాలు, రాకీయపక్షాలు, స్టాండింగ్ కమిటీకి జిల్లాలో భారీగా దరఖాస్తులు ఇచ్చే అవకాశముంది.

కాలుష్య కోరల్లో పారిశ్రామిక ప్రాంతాలు..

ఖమ్మం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ, భద్రాద్రి కొత్తగూడెంలో సింగరేణి, ఐటీసీ బీపీఎల్, హెవీ వాటర్ ప్లాంట్, కేటీపీఎస్, నవభారత్ వంటి కర్మాగారాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో గ్రానైట్ తవ్వకాలు జరిపి ఆ తర్వాత క్వారీలను పూడ్చకుండా వదిలేస్తున్నారు. రోడ్ల వెంట వ్యర్థాలను వదిలేస్తుండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులెదురవుతున్నాయి. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లుందులో ఓపెన్కాస్ట్, భూగర్భగనుల వల్ల వాయుకాలుష్య పెరుగుతోంది. దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కేటీపీఎస్ నుంచి భారీగా వస్తున్న బూడిదతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. పేపర్బోర్డుకు వెళ్లే కలప, పేపర్ లారీలతో కాలుష్యం పెరుగుతోంది. ఐటీసీ పేపర్బోర్డు నుంచి విడుదలయ్యే దుర్వాసనతో ప్రజలు వ్యాధుల భారీన పడుతున్నారు.

కలుషితమవుతున్న జలాలు

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి, కిన్నెరసాని నదులు కాలుష్యం కోరట్లో చిక్కుకున్నాయి. గోదావరి నది పరివాహక పట్టణ ప్రాంతం నుంచి విడుదలయ్యే వ్యర్థాలతోపాటు ఐటీసీ నుంచి కూడా గోదావరిలోకి వ్యర్థాలు కలుస్తున్నాయి. కిన్నెరసాని నుంచి కేటీపీఎస్ బూడిద నీరు కూడా గోదావరిలో కలుస్తోంది. దాంతో ఈ నదులు నీరు కూడా కలుషితమై మత్స్య సంపద కనుమరుగవుతోంది. సారపాకలోని బీపీఎల్ నుంచి వచ్చే వృధానీరు రెడ్డిపాలెం వద్ద గోదావరిలో కలుస్తోంది. ఆ దిగువన ఉన్న గ్రామాల్లో ప్రజలు, పశువులు తాగడం వల్ల అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారు.

పార్లమెంటరీ కమిటీ పర్యటనతో రెండు జిల్లాల్లో ఉన్న పలు అంశాలు, సమస్యలు పరిష్కారమవుతాయని గిరిజన సంఘాలు ఆశిస్తున్నాయి. జిల్లాకు వస్తున్న స్టాండింగ్ కమిటీ మొదట ఖమ్మం అర్బన్ మండలంలో రూ. 5కోట్ల వ్యయంతో చేపడుతున్న అటవీ పార్కును సందర్శించనుంది. అక్కడ చేపడుతున్న నిర్మాణాలు, పెంచుతున్న చెట్లను కూడా కమిటీ పరిశీలిస్తుంది.

స్టాండింగ్ కమిటీ పర్యటన ఇలా...

27న ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్లో బయల్దేరతారు.

10 గంటలకు ఖమ్మం చేరుకుంటారు.

11.30 గంటలకు అర్బన్ మండలంలోని వెలుగుమట్ల, ఫారెస్ట్ పార్కును పరిశీలన

12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు సుజాతనగర్లో రైతులతో సమావేశం అక్కడ వ్యవసాయ పంటల పరిశీలన అనంతరం కొత్తగూడెం వెళ్తారు.

2.45 గంటలకు సింగరేణి భూగర్భ గనులను పరిశీలిస్తారు.

4.45 గంటలకు కేటీపీఎస్ పాల్వంచ కర్మాగారాన్ని సందర్శించి అధికారులతో సమావేశమవుతారు. రాత్రికి భద్రాచలం పేపర్బోర్డు విశ్రాంతి గృహానికి చేరుకుంటారు.

28వ తేదీ ఉదయం 7 గంటలకు భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం సందర్శన

10 గంటలకు మణుగూరులో భార జల కర్మాగారం సందర్శన, మధ్యాహ్నం 1.40 గంటకు ఐటీపీ బీపీఎల్ సందర్శన, అధికారులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్కు పయనమవుతారు.

దక్షిణ గంగ ప్రక్షాళన ఎప్పుడు?

- నిరంతరం గోదావరిలో కలుస్తున్న వ్యర్థాలు
- రోగాలకు కారణమవుతున్న కలుషిత తాగునీరు
- జలచరాల సంపద పెంపునకు చర్యలేవి
- నేడు, రేపు జిల్లాలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

భద్రాచలం: దేశంలో అత్యంత పవిత్రమైన గంగా నదిని కాలుష్య కోరల నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తోంది. కాని దక్షిణ గంగగా ప్రసిద్ధి గాంచిన గోదావరి నదిని ప్రక్షాళన చేయకపోవడంపై సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు పరిశ్రమల నుంచి మరో వైపు పట్టణాలు, గ్రామాల నుంచి వస్తున్న వ్యర్థాలతో గోదావరి కాలుష్య కోరల్లో చిక్కుకొని తన సహజత్వాన్ని కోల్పోతోంది. ఎంతో అమూల్యమైన జలచరాలు అంతరించిపోతున్నా పట్టించుకొనే దిక్కే లేదు. కలుషిత నీరు తాగడంతో మనుషులు కూడా అనారోగ్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా భద్రాచలం లాంటి పుణ్యక్షేత్రాన్ని దర్శించేందుకు వచ్చే భక్తులు గోదావరి కాలుష్య కోరల్లో చిక్కుకొని ఉండటాన్ని చూసి జీర్ణించుకోలేకపోతున్నారు. భద్రాద్రి పట్టణంలో వాడిన వ్యర్థ నీరు గోదావరిలో కలుస్తున్న ప్రాంతానికి కేవలం 50 మీటర్ల దూరంలో ప్రతి రోజు భద్రాద్రి రామయ్య తీర్థ బిందె తీసుకొస్తుండటం గమనార్హం.



కిన్నెరసానిలో కలుస్తున్న వ్యర్థజలాలు



పుష్కర కాలంగా మూలనపడ్డ జలకాలుష్య నివారణ పథకం



భద్రాచలం వద్ద పట్టణంలోని మురుగునీరు గోదావరిలో కలిసే ప్రాంతం

మురుగునీరు కలిసే చోటే గోదావరి స్నానాలు

గోదావరిలో భద్రాచలం పట్టణం నుంచి వచ్చే మురుగునీరు కలుస్తుండగా ఆ ప్రవాహం వంద మీటర్లు ప్రవహించిన తరువాత గోదావరి స్నాన ఘట్టాలు వస్తాయి. అదే చోట ప్రతి రోజు వేల మంది భక్తులు స్నానాలు చేస్తున్నారు. ఇక్కడ స్నానం చేయడంతో చర్మ సంబంధిత సమస్యలు, ఇతర అంటు రోగాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. కాగా కొంత మంది మురుగునీరు కలిసి గోదావరిలో ప్రవహిస్తున్న ప్రాంతం తెలియక అక్కడే స్నానాలు ఆచరిస్తున్నారు.

పర్యావరణవేత్తల ఆందోళన

పట్టణాలు, గ్రామాల నుంచి వచ్చే డ్రెయినేజీ మురుగు నీరు నేరుగా గోదావరిలో కలుస్తుండటంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. భద్రాచలం పట్టణం లాంటి చోట మురుగునీరు ఎటువంటి శుద్ధి చేయకుండా నేరుగా గోదావరిలోకి విడుదుల చేస్తున్నారు. గృహావసరాలకు ఉపయోగించే నీటిలో ఫాస్పేట్ లవణాల గోదావరిలో కలుస్తున్నాయి. ఫలితంగా నీటిలో పోషకాల శాతం పెరిగి శైవలాలు వృద్ధి చెందుతున్నాయి. నీటి నాణ్యత తగ్గిపోతోందని పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు.ఆమ్లశాతం పెరుగుతోంది. నీటిలో ఎశ్చరేషియా కోలై అనే బాక్టీరియా వృద్ధి చెందుతోంది.

మూలనపడ్డ గోదావరి జల కాలుష్య నివారణ పథకం

పట్టణాలు, గ్రామాల్లో వెలువడుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. మూడు కోట్లతో భద్రాచలంలో గోదావరి జల కాలుష్య నివారణ పథకాన్ని నిర్మించింది. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలోని మంచిర్యాల, రామగుండం, భద్రాచలం, రాజమండ్రిల్లో ఆ నాడు రూ.34.19 కోట్లను వెచ్చించి ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో భద్రాచలంలో 2001లో ఈ నిర్మాణంను చేపట్టి 2004లో పూర్తి చేశారు. 2005 ఈ పథకం నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టరే నిర్వహించగా అనంతరం అటకెక్కింది. పథకం నిర్వహణకు ఏటా రూ.60 లక్షలు కావాల్సి ఉంటుందని అధికారులు చేతులెత్తేసారు. ప్రస్తుతం పథకం నిర్వహణ లేకపోగా ఆనాడు కొనుగోలు చేసిన జనరేటర్ వర్షానికి తడిసి ఎండకు ఎండి తుప్పు పట్టింది.

కేటీపీఎస్ బూడిద నీరు గోదావరిలోకే

కొత్తగూడెం థర్మల్పవర్ స్టేషన్ కర్మాగారం నుంచి విడుదలయ్యే బూడిద నీరు పాల్వంచ మండలంలోని సూరారం వద్ద కిన్నెరసాని వాగులో కలుస్తోంది. ఈ నీరు ప్రవహిస్తూ బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీనగర్ సోంపల్లి , బూర్గంపాడు ప్రాంతాల మీదుగా గోదావరిలో కలుస్తోంది. ఇంత భారీ ఎత్తున బూడిద నీరు గోదావరిలో కలుస్తున్నా దానిని నిరోధించే చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో సుమారు ఐదువేల ఎకరాల్లో పంట భూమిలో బూడిద మేటలు వేస్తున్నాయి. కిన్నెరసాని వాగు పరివాహక ప్రాంతంలోని ప్రజలు తాగునీటికి ఈ బూడిద నీరు ఉపయోగించడంతో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా పశువులు సైతం ఇదే నీటిని తాగాల్సిన దుస్థితి నెలకొంది. ఇక ఐటీసీ గురించి ఎంత తక్కువ చెప్పుకొటే అంత మంచిది.

కాలుష్య కాసారం!



కొత్తగూడెంలోని సింగరేణి జీకే ఓసీ

ఈ దుమ్ము, ధూళి ప్రాణకోటిని ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా.. సింగరేణికి బొగ్గు కాసులు కురిపిస్తోంది

- పరిశ్రమల ఉద్గారాలకు పంచభూతాలు విలవిల
- అంతరించిపోతున్న జలచరాలు
- మానవాళి ఆరోగ్యంపై దుష్ప్రభావం

(ఆంధ్రజ్యోతి కొత్తగూడెం): బొగ్గు గనులకు జిల్లా ఆలవాలం. సింగరేణికి ఏటా రూ. వందల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుతోంది. వేలాది మందికి ప్రత్యక్షంగా.. లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. గనుల్లో బొగ్గు వెలికి తీస్తుండటంతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం అంతాఇంతా కాదు. పర్యావరణవేత్తలు గగ్గోలు పెట్టినా సింగరేణి పట్టించుకోవడం లేదు.

రోజుకు 60 వేల టన్నుల బొగ్గు వెలికితీత


కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల్లోని ఓపెన్కాస్టు బొగ్గుగనుల వల్ల జల, వాయు, నేల కాలుష్యం అవుతున్నాయి. ఓపెన్కాస్టుల్లో బ్లాస్టింగ్స్ వల్ల ధ్వని, వాయు, జల కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఈ ఏరియాల్లో రోజుకు 40-60 వేల టన్నుల బొగ్గు ఓపెన్కాస్టుల నుంచి బయటికి తీస్తున్నారు. కొత్తగూడెంలోని 5 ఇంక్లైన్ (పివికె), 7 ఇంక్లైన్ భూగర్భ గనుల్లో అనేకసార్లు విషవాయువులు విడుదలై అనేక మంది రోగాలకు గురవుతున్నారు. గనుల్లో జరుపుతున్న పేలుళ్లకు మణుగూరు, కోయగూడెం, పెనగడప, రాంపూర్ ప్రాంతాల్లోని గృహాల గోడలు నెర్రెలిస్తున్నాయి. ఇంధనాలు అధికంగా వాడటం వల్ల గాలిలో నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, దుమ్మూధూళి, సీసం, హైడ్రోకార్బన్, క్బాన్ మోనాక్సైడ్ వంటి విషవాయువులు మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్నాయి.

థర్మల్ పవర్ స్టేషన్లతో..

జిల్లాలోని బొగ్గు ఉత్పత్తి కేంద్రాలైన కేటీపీఎస్, నవభారత్ నుంచి కాలుష్యం ఏటికేడు పెరుగుతోంది. థర్మల్ పవర్ స్టేషన్స్ నుంచి ఉష్ణోగ్రతతో పాటు భారీ లోహాలు కలిగిన ఘన, కర్బన సమ్మేళనాలు, బూడిద విడుదల అవుతోంది. పరిశ్రమలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీకి మంగళం పాడటంతో బాధిత గ్రామాల్లో అభివృద్ధి అనేది అంజనం వేసి వెతికినా కన్పించడం లేదు.

పేరుకే పరిమితం

పరిశ్రమల వల్ల వెలువడున్న కాలుష్యాన్ని నియంత్రించాల్సిన కాలుష్య నియంత్రణ మండలి నోటీసులు జారీ చేసేందుకే పరిమితమవుతోందనే ఆరోపణలున్నాయి. పరిమితికి మించి కాలుష్య ఉద్గారాలను విడుదల చేస్తున్నా సదరు సంస్థలపై కాలుష్య నియంత్రణ శాఖ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



కేటీపీఎస్ కర్మాగారం



రక్తదానం చేస్తున్న జవాన్లు

శభాష్

సీఆర్పీఎఫ్ జవాన్లు

భద్రాచలం:. భద్రాచలంలోని 141 బెటాలియన్కు చెందిన 114 మంది పోలీసులు ఒకేసారి రక్తదానం చేశారు. కమాండెంట్ సైతం రక్తదానం చేయడంతో ఇదే స్ఫూర్తితో ఇక్కడి అధికారులు సిబ్బంది రక్తదానం చేసేందుకు ఉత్సాహంగా ముందుకొచ్చారు. భద్రాచలం ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం సీఆర్పీఎఫ్ వెళ్లి రక్తం సేకరించారు. వినాయక చవితి రోజున నిర్వహించిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ మనోజ్కుమార్ మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణ, సేవా కార్యక్రమాల్లోనూ తమ బెటాలియన్ బృందం పాల్గొంటుందని అన్నారు. క్యాక్రమంలో రెండో కమాండెంట్ కైలాస్ చంద్ర, డిప్యూటీ కమాండెంట్ ఉమాకాంత్, అసిస్టెంట్ కమాండెంట్ గీత, కిరణ్కుమార్, సీహెచ్ నరేష్, పి. విజయకుమార్ పాల్గొన్నారు.

ఖమ్మానికి మణిహారంగా

వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కు



వెలుగుమట్ల ఫారెస్ట్పార్కు ముఖద్వారం



వాకింగ్ పాత్

ఖమ్మం కమాన్బజార్: ఖమ్మానికి మణిహారంగా వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కు అభివృద్ధి చెందుతోంది. హైదరాబాద్ కేబీఆర్ పార్కును మించి 250ఎకరాల్లో వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కు అభివృద్ధి చేస్తున్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రత్యేక చొరవతో రూ.5కోట్ల నిధులు మంజూరు చేయించి పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఖమ్మం నగరానికి అతి దగ్గరలో ఉండటంతో ప్రజలకు త్వరగా అందుబాటులోకి తేవాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఖమ్మం నగరంలో విలీనం కాకముందు కొదుమూరు, కొత్తగూడెం, వెలుగుమట్ల తదితర గ్రామాల ప్రజల చేతిలో ఈ ప్రభుత్వ భూమి ఉంది. అప్పటి ఫారెస్టు బీట్ ఆఫీసర్ రమేష్ ప్రత్యేక శ్రద్ధలతో ఎంక్రోచ్మెంట్ను గుర్తించి దీని స్థితిగతులపై అధికారులకు విన్నవించడంతో అటవీశాఖ అధికారులు వారి నుంచి స్వాధీనం చేసుకుని వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే రూ.30లక్షలు వెచ్చించి ముఖద్వారం, చిల్డ్రన్పార్కు, పగోడ ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు చెట్ల కింద బల్లలు, వాకింగ్ పాత్, సైకిల్ పాత్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాశివనం, పంచవటి, పవిత్రవనంలను ఏర్పాటుచేస్తున్నారు. రాశివనంలో జన్మనక్షత్రాల మొక్కలు, నవగ్రహాల మొక్కలు రాశులకు సంబంధించిన మొక్కలు పెంచుతున్నారు. ప్రస్తుతం ప్రజలు అక్కడికి వాకింగ్ వెళ్తున్నారు. పార్కు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే భారీగా సందర్శకులు వచ్చే అవకాశం ఉంది.

నేడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సందర్శన

నేడు వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సందర్శించనున్నారు. మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఇతర పార్లమెంటు సభ్యులు పార్కును సందర్శనార్థం అటవీశాఖ అధికారులు తెలిపారు. పార్కు అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు.



విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాటుచేసిన పగోడ

దళితులను మోసం చేసిన కేసీఆర్: డీహెచ్‌పీఎస్

కొత్తగూడెం టౌన్: ఎన్నికల హామీలను మరచిన కేసీఆర్ దళితులను మోసం చేశారని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గెలమయ్య అన్నారు. శేషగిరిభవన్‌లో శనివారం జరిగిన దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా ప్రథమ మహాసభలో ఆయన మాట్లాడారు. పేదలకు మూడెకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేస్తూ బీసీ సబ్ ప్లాన్‌ను కూడా రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బరిగెల సాయిలు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబిర్‌పాషా పాల్గొన్నారు.

రాజోలు సారు.. బడికి రారు

- తరచూ గైర్హాజరవుతున్న ఏకోపాధ్యాయుడు
- చదువుకు దూరమవుతున్న ఆదివాసీ చిన్నారులు
- ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు
- ఎంఈవోకు సర్పంచ్ ఫిర్యాదు

జూలూరుపాడు: బడిబయట ఉన్న చిన్నారులను బడిబాట పట్టించాల్సిన ఉపాధ్యాయుడు.. బడికొస్తున్న చిన్నారులను ఇంటిబాట పట్టిస్తున్నాడు. నిరక్ష్యరాస్యులైన ఆదివాసీలు తమ పిల్లల బంగారు భవిష్యత్ కోసం పాఠశాలలో చేర్పిస్తే.. పాఠశాలకే రావడం లేదాయన. అనంతారం పంచాయతీ పరిధిలోని శంభూనిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాజోలు తరుచూ విధులకు గైర్హాజరవుతున్నారు. ఆయన తీరుకు అధికారుల నిర్లక్ష్యం తోడుకావడంతో తమ పిల్లలకు టీసీలు ఇవ్వమని తలిదండ్రులు అడిగే పరిస్థితి నెలకొంది. పాఠశాలలో ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు ప్రస్తుతం ఏడుగురు విద్యార్థులున్నారు. శనివారం కూడా సదరు ఉపాధ్యాయుడు పాఠశాలకు రాలేదు. అక్కడ ఆడుకుంటున్న విద్యార్థులను 'ఆంధ్రజ్యోతి' పలుకరించగా ఉపాధ్యాయుడు తరుచూ పాఠశాలకు రారని, మధ్యాహ్నం వరకు ఆడుకొని పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం తిని ఇళ్లకు వెళ్లిపోతామన్నారు. తమ తల్లిదండ్రులు ఎన్నోసార్లు ప్రశ్నించారని తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించకుంటే పాఠశాల మూతపడుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు ఎంఈవో జి.వెంకట్‌కు ఫోన్ చేసి ఉపాధ్యాయుని తీరుతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు నష్టపోతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విచారించి..చర్యలు తీసుకుంటాం
- వెంకట్, ఎంఈవో

శంభునిగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు రాజోలు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరయ్యారని, ఈ విషయాన్ని డీఈవో దృష్టికి తీసుకెళ్లి, విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.



మధ్యాహ్నమే ఇళ్లకు వెళ్లిపోతున్న విద్యార్థులు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: ఆనందోబ్రహ్మ
- మహేశ్వరి: నేనే రాజు.. నేనే మంత్రి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
ఆదివారం డ్యూటీ డాక్టర్
రామ్‌కుమార్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 26న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 6న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు	35
వంకాయ	40	(రైతుబజారు)	
బెండకాయ	30	గోరుచిక్కుళ్లు	30
కాకరకాయ	30	చామగడ్డ	50
బోడకాకర	120	అలుగడ్డ	20
బీరకాయ	25	క్యారెట్	70
దొండకాయ	20	తెల్లవంకాయ	40
చిక్కుళ్లు	40	తోటకూర	3
దోసకాయ	15	కొత్తిమీర	20
సొరకాయ	15	చుక్కకూర	3
		బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

మదర్..అందరికీ అమ్మ

- సేవలు కొనియాడిన ఎడవల్లి
- పలు చోట్ల మదర్‌థెరిస్సా జయంతి
- ఘన నివాళులర్పించిన నాయకులు
- ఆస్పత్రుల్లో పాలు, పండ్లు పంపిణీ

పాల్వంచ టౌన్ : కడవరకు సమాజ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మదర్‌థెరిస్సా అందరికీ అమ్మేనని లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ అధ్యక్షుడు ఎడవల్లి కృష్ణ అన్నారు. సంఘ సేవకురాలు, భారతరత్న మదర్ థెరిస్సా 101వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పాకాలపాటి రోశయ్య చౌదరి, రాజమనోహర్, డాక్టర్ ముక్కంటేశ్వరరావు, కత్తి శ్రీను, పోట్రు సతీష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

● కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోసీ కాలనీ గేట్ వద్ద మదర్ థెరిస్సా విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కటుకూరి శేఖర్‌బాబు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎడవల్లి కృష్ణ

● న్యూ లైఫ్ స్వచ్ఛంద ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. భాస్కర్, చింత నాగరాజు, ఎలుక రామస్వామి పాల్గొన్నారు.

కొత్తగూడెం సాంస్కృతికం: మదర్ థెరిస్సా జయంతి వేడుకలను పురస్కరించుకుని శనివారం మాజీ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి ఆధ్వర్యంలో బూడిదగడ్డలోని ఆనాథాశ్రమంలో వృద్ధులకు పాలు,పండ్లు పంపిణీచేశారు. మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూర్తీభవించిన మానవత్వంతో రోగులకు తల్లిలా మదర్ థెరిస్సా అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయన్నారు. ప్రార్థించే పెదవులకన్నా... సాయం చేసే చేతులు మిన్న అనే నినాదాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, బాబి, రఫి, సురేష్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో నివాళులర్పిస్తున్న దృశ్యం



కేక్ కట్ చేస్తున్న కటుకూరి శేఖర్

సీపీఐ కౌన్సిలర్ల నిరసన

కొత్తగూడెం టౌన్: మునిసిపాలిటీలో 45 రోజుల నుంచి పరిపాలన స్తంభించిందని, పారిశు. ధ్యం, వీధి దీపాల నిర్వాహణ అస్తవ్యస్తంగా మారిందని సీపీఐ కౌన్సిలర్లు సీపీఐ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాల యం ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు మాట్లా డారు. 45 రోజుల నుంచి మరుగుదొడ్ల వోడీఎఫ్ పేరుతో మునిసిపల్ అధికారులు ప్రజలకు అందుబాటులో లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. సకాలంలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టకుండా చివరి దశలో హడావిడిగా శానిటేషన్, వీధి దీపాల సిబ్బందిని, కంప్యూటర్ సిబ్బంది మొత్తాన్ని వార్డుల చుట్టూ తిప్పుతూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. వినాయక చవితి నవరాత్రుల్లో వార్డులు చీకట్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్యానికి వినియోగించే ట్రాలీలను కూడా ప్రైవేట్ కాంట్రాక్టర్ల సామగ్రిని తరలించడానికి వినియోగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మునిసిపల్ సమావేశంలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ పాటి మోహన్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మారపాక రమేష్‌లు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్లు

భక్తి ప్రపత్తులతో వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం: భద్రాచలంలోని ఇందిర మార్కెట్ గల్లీలో కొలువుదీరిన గణపతి వద్ద శనివారం రాత్రి శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, యోక్తదారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాల కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గుట్కాల పట్టివేత

బూర్గంపాడు: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గుట్కాలు విక్రయిస్తున్న ఇరువురిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చింతా లక్ష్మీరెడ్డి, ఎండీ జానీలకు చెందిన చిల్లర కొట్టు దుకాణాల్లో గుట్కాలు విక్రయిస్తున్నారనే సమాచారంతో ఎస్సై దాడి చేయగా వారి వద్ద రూ.రెండు వేలు విలువ చేసే గుట్కాలు స్వాధీనం చేసుకున్నారు.

'ప్రైవేటు'లో క్వాలీఫైడ్ టీచర్లను నియమించాలి: ఎల్‌హెచ్‌పీఎస్

జూలూరుపాడు: ప్రైవేటు పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నారని, అర్హత కలిగిన వారిని నియమించేలా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ విద్యార్థి విభాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లాకావత్ నాగేశ్వరరావ డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో జూలూరుపాడులోని ప్రైవేటు పాఠశాలలను సందర్శించారు. అక్కడి వసతులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. టెట్‌లో క్వాలీఫై అయిన ఉపాధ్యాయులతోనే విద్యా బోధన సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి బాలు, నాయకులు శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.


కొత్తగూడెంలోని లేపాక్షిరోడ్‌లో


లక్ష్మీదేవిపల్లి-శ్రీనగర్ కాలనీలో..


లయన్స్ ఆధ్వర్యంలో మట్టివిగ్రహాల పంపిణీ


దుర్గన్‌బస్తీలో..


చిన్నబజారులో సెట్టింగ్



జై..జై గణేషా..

- డివిజన్ వ్యాప్తంగా వైభవంగా వినాయకచవితి
- వాడవాడలా మండపాలు
- కొలువుదీరిన గణనాథులు
- పెరిగిన మట్టి విగ్రహాల వాడకం
- ప్రారంభమైన నవరాత్రులు

కొత్తగూడెం సాంస్కృతికం: కొత్తగూడెంలో వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. లంభోదరుడి మట్టి ప్రతిమలను తమ ఇళ్లలో ప్రతిష్టించి తొలిపూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించి విజయాలు ప్రసాదించమని వేడుకున్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలను కొత్తగూడెం, రుద్రంపూర్, రామవరం ప్రాంతాలతో పాటు లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు మండలాల్లో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. వాడవాడల ఏర్పాటుచేసిన ఉత్సవమండపాల్లో వివిధ రూపాల్లో గణనాథులను కొలువుదీరారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తొలి రోజు పూజల్లో .. దేవాదాయ ధర్మాదాయ శాఖ చెందిన శ్రీవిజయవిఘ్నేశ్వరదేవస్థానంలో ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా, జెడ్పీ చైర్‌పర్సన్ గడిపెల్లి కవిత వేరువేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొమ్మిది అడుగుల మహాధూప క్యాండిల్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ వెలిగించారు. ఈ ఆకార్యక్రమంలో ఆలయ మేనేజర్ రజనీకుమారి, హిందుధర్మప్రచారా జిల్లా అధ్యక్షుడు మంత్రిప్రగడ సత్యనారాయణ, అంబికాధర్బార్ డీలర్ కొయ్యాడ నగేష్, ఆలయ ప్రధాన అర్చకుడు రాధకృష్ణశర్మ, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

బాలగణపతి అలంకరణలో..

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని రెంరో రోజు శనివారం కొత్తగూడెం శ్రీవిజయవిఘ్నేశ్వర దేవస్థానంలో బాలగణపతి అలంకరణలో దర్శనమిచ్చారు. ప్రధానఅర్చకుడు కొడమంచలి రాధాకృష్ణశర్మ బాలగణపతి అలంకరణ విశిష్టిత, దర్శనపుణ్యఫలం గురించి భక్తులకు వివరించారు. బాలగణపతిని భక్తులు దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

జూలూరుపాడు: మండల వ్యాప్తంగా వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం గణనాధునికి పూజలు నిర్వహించారు. జూలూరుపాడు, వెంగన్నపాలెం, గుండెపుడి, అనంతారం, పాపకొల్లు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు లంబోదరినికి పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.

కేటీపీఎస్ కాలనీల్లో

కేటీపీఎస్(పాల్వంచ): కేటీపీఎస్, నవభారత్, ఎన్ఎండీసీ స్పాంజ్‌ఐరన్ కాలనీల్లో వినాయక నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. కేటీపీఎస్ ఏకాలనీలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం మహిళలు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. పట్టణంలోని చైతన్య పాఠశాలలో విద్యార్థులు ఆకులతో ప్రత్యేకంగా వినాయకుడిని తయారు చేసి పూజలు చేస్తున్నారు. నవభారత్, కేటీపీఎస్ సీ కాలనీ, స్పాంజ్‌ఐరన్ కాలనీలు సందడిగా మారాయి. కేటీపీఎస్ ఎ కాలనీలో యూత్ సభ్యులు ప్రేమ్‌కుమార్, జీ మహేష్, గణేష్, మురళీ, నరేష్, లోకేష్, ప్రేమ్, సాయి వంశీ, సన్ని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ టౌన్ : పట్టణంలో గణపతి నవరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణ వ్యాప్తంగా వాడవాడలా వినాయక మండపాలను ఆయా ప్రాంత యువకులు, పెద్దలు కమిటీల ఆధ్వర్యంలో గణపతికి పూజలు నిర్వహిస్తున్నారు. నటరాజ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, దమ్మపేంట సెంటర్‌లో కనగాల అనంతరాములు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీఆర్ఎస్ నాయకులు కే. నాగేశ్వరరావు, రాంనగర్, తూర్పు కాపు సంఘం, అంబేద్కర్ సెంటర్ చింతా వెంకటరావు ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంతంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టర్స్ కాలనీ, కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో కేఎస్‌పీ రోడ్, యూత్ కమిటీ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీ రోడ్డుతోపాటు మండపాలను ఏర్పాటు చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మట్టి గణపతులకు పూజలు....

పాల్వంచ పట్టణంలో మట్టి గణపతి ప్రతిమలను పూజించేందుకు ప్రజలు అధికంగా మొగ్గు చూపారు. దాంతో పలు స్వచ్ఛంద సేవా సంస్థలైన మానస అకాడమీ డైరెక్టర్ ప్రభుకుమార్ సుమారు ఎనమిది వేల ప్రతిమలను పంపిణీ చేశారు. గ్రీన్ ఎర్త్ సొసైటీ, నాంపల్లి వేణు ఆధ్వర్యంలో ప్రతిమలను ఉచితంగా అందించారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

పాల్వంచ టౌన్: ప్రజలకు మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు వినాయక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు కలగకుండా లంబోదరుడు ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు.

- నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. తమ తమ పనుల్లో మంచి విజయాలు కలగాలన్నారు. ఆయనతోపాటు షేక్ సాబిర్ పాషా తదితరులు ఉన్నారు.
- సోదరభావంతో పండుగను జరుపుకోవాలని ఎడవల్లి కృష్ణ కోరారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ గణనాథుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.
- సీనియర్ టీఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.


జూలూరుపాడులో మహిళల పూజలు


గణేష్ టెంపుల్‌లో బాలగణపతి


పూజల్లో పాల్గొన్న కిలారు


పూజలు చేస్తున్న ఎడవల్లి


స్వామిని దర్శించుకున్న కూనంనేని


పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న పాల్వంచ తహసీల్దార్ గనియా




పాల్వంచ: టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలు

కేటీపీఎస్(పాల్వంచ): పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు శనివారం తట్టురుబెల్లా టీకాలు వేసారు. పాఠశాలలో చదువుతున్న సుమారు 900 మంది విద్యార్థులకు పాల్వంచలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది తట్టు రుబెల్లా టీకాలు వేసారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పవన్ కుమార్ మాట్లాడారు. పిల్లలకు చిన్నతనం నుంచే రుగ్మతలను దూరం చేసేందుకు ప్రభుత్వం మంచి కార్యక్రమం చేపట్టిందన్నారు. విద్యార్థులంతా ఈ టీకాలను వేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ శ్రీదేవి, వివిధ విభాగాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

- జూలూరుపాడు, వెంగన్నపాలెంలో మిజిల్స్ రుబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమాన్ని సర్వైలెన్స్ అధికారి రమేష్ పర్యవేక్షించారు.


జూలూరుపాడు: టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సర్వైలెన్స్ అధికారి రమేష్

మునిసిపాలిటీ 'పారిశుధ్య విభాగం' సమాచారం

1. కమిషనర్ రవిబాబు(ఫిర్యాదుల కోసం) 9849905883
2. మేనేజర్ నూరల్‌నజీబ్ (ఫిర్యాదు కోసం) 7702007775
3. రవీందర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ 9666104016
4. శ్రీనివాస్ (1 నుంచి 12 వార్డులు) 9849667031
5. అంజాద్ (13 నుంచి 24 వార్డులు) 9290769614

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - ఆనందో బ్రహ్మ
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - అర్జున్‌రెడ్డి

కొలువుదీరిన గణనాథులు

● భక్తిశ్రద్ధలతో నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం ● ఇల్లెందు మండలంలో 190 గణేష్ మండపాలు



టేకులపల్లిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

ఇల్లెందు: ఇల్లెందులో వినాయకచవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ బస్తీల్లో, కాలనీల్లో గణనాథుని విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రి వేడుకలను ప్రారంభించారు. పట్టణంలోని ఆంబజార్‌లో 14 అడుగుల ఎత్తుగల మట్టి గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇల్లెందు పోలీస్ సర్కిల్ పరిధిలో 190 గణేష్ మండపాలు ఏర్పాటుకావడం విశేషం. వినాయకచవితి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ సెంటర్లల్లో శోభాయమానంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులు కొలువుతీరాయి. నిర్వాహకులు విద్యుద్దీపాల అలంకరణలో భారీ సెట్టింగ్‌ల నడుమ గణేష్ నవరాత్రి వేడుకలను కోలాహలంగా నిర్వహిస్తున్నారు. గతంలో వినాయక ఉత్సవాల్లో జరిగిన ఘర్షణల నేపథ్యంలో పోలీస్‌శాఖ మండపాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేసింది.



ఇల్లెందు, ఆటోనగర్‌లో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

టేకులపల్లిలో..

గణేష్ నవరాత్రోత్సవాలు మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని గ్రామాల్లో శుక్రవారం గణనాథులు ప్రత్యేక మండపాలల్లో కొలువుదీరారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధప్రసాధాలు స్వీకరించారు. టేకులపల్లి బోడు రోడ్డుసెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు, టేకులపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఇస్లావతు పార్వతీ, జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు



కూరగాయల మార్కెట్‌లో..



జగదాంబ సెంటర్‌లో..



సుభాశ్‌నగర్‌లో గణనాథుడికి పూజలు



రోంపేడ్‌లో మట్టి గణపతి

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలు వేస్తున్న దృశ్యం

టేకులపల్లి: టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బ్రహ్మచారి మాట్లాడారు. మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సేవలు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఆమె దేశానికి చేసిన సేవలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బానోతు లక్ష్మా, పద్మా, భద్రమ్మ, దీప్తీ, సుజాత, రవీందర్, సుహాసినీ, రమాదేవి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

'అధికారిపై చర్య తీసుకోవాలి'

ఇల్లెందురూరల్: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో పనిచేస్తూ అమాయక ఆదివాసులను మత మార్పిడీలకు పాల్పడుతున్న ఎస్‌వో స్థాయి అధికారిపై చర్యతీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు చింత ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం సుభాశ్‌నగర్‌లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయానికి వెలుతున్న ఆదివాసులకు మాయమాటలు చెప్పి, మత మార్పిడీ చేసుకోవాలని ఒత్తిడి తెస్తున్నట్లు వివరించారు. అతడ్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఈసం రమేష్, సురేందర్, రఘు, శంకర్, లక్ష్మయ్య, గోవర్ధన్, రాంబాబు, లక్ష్మీనర్సు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కవి రామానుజరావు

● గ్రంథాలయ జిల్లా చైర్మన్ దిండిగాల



నివాళులర్పిస్తున్న దిండిగాల రాజేందర్, బీసీ సంఘం నాయకులు

ఇల్లెందుటౌన్: తెలంగాణ ఉద్యమకవిగా డాక్టర్ దేవులపల్లి రామానుజరావు తన కలం, గళంతో నైజాం పాలకులను ఎదిరించారని గ్రంథాలయ జిల్లా చైర్మన్ దిండిగాల రాజేందర్ తెలిపారు. శనివారం ఇల్లెందులో రామానుజరావు శత జయంతోత్సవాలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణాలో నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి పోరాటం చేశారని వివరించారు. సాహిత్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. గ్రంథాలయాల స్థాపన కోసం అనేక సార్లు పోరు కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో బోనోదయ యువజన సంఘం నాయకులు నాళ్ల బానుచందర్, బీసీ సంఘంనాయకులు ఆవునూరి గణేశ్, విజయవర్మ, శ్రావణ్, టీఆర్‌ఎస్ నాయకులు కార్తిక్, శివ, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలను పరామర్శించిన టీఆర్‌ఎస్ నాయకులు

ఇల్లెందుటౌన్: రాష్ట్ర రోడ్డు రవాణా, స్త్రీ శిశు సంక్షేమశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం ఇల్లెందుకు చెందిన పలువురు టీఆర్‌ఎస్ నేతలు పరామర్శించారు. ఇల్లెందు సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు కనగాల పేరయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ, మాన్పూరిరమేశ్, మల్లూరి శ్రీనివాస్‌లు హైదరబాద్‌లోని మంత్రి నివాస గృహంలో పరామర్శించారు. మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని త్వరగా కొలుకొవాలని అకాంక్షించారు.

15వవార్డులో టీకాలు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని 15వవార్డులో శనివారం రూబేల్లా, మిజీల్స్ టీకాలను వేశారు. ప్రభుత్వ వైద్యశాల వైద్య సిబ్బంది బాలబాలికలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా 15వవార్డు కౌన్సిలర్ సుదర్శన్‌కోరి మాట్లాడుతూ వివిద రకాల వ్యాధులు ప్రభలకుండా టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కవి రమేష్‌కు 'ఆటా' అవార్డు



ఇల్లెందుటౌన్: ఇల్లెందుకు చెందిన కవి, ఉపాధ్యాయుడు కటకోజ్వల రమేష్ ఆటా అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఆటా అధ్యక్షుడు చెక్కంటి శ్రీనివాసరావు నుంచి ఉత్తర్వులు అందాయి సాహిత్యరంగంలో చేస్తున్న విశేష కృషికిగాను రమేష్‌కు ఈ అవార్డు దక్కింది. అక్టోబరు ఎనిమిదిన భద్రాచలంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు.

సమస్యలు పరిష్కరించాలి: యూటీఎఫ్



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

టేకులపల్లి: కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ(సీఆర్టీ), సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వాసం వరలక్ష్మీ డిమాండ్ చేశారు. టేకులపల్లిలో శనివారం కస్తూర్బా పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల28న జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కిషోర్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణరాజు, రాంచందర్‌రావు, ఉషారాణీ, జ్యోతి, నారాయణమ్మ, లక్ష్మీ, వరలక్ష్మీ, పార్వతీ, పంతులు, సీతా, మంగమ్మ, రాములమ్మ, సారాలమ్మ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.